A HINT
to BRIDES & Their PARENTS
Come & have a look
Here is the Finest Collection of Luxury Sarees at Competitive Prices
BENARES SAREE MUSEUM
(NEXT TO ANJUMAN)
191, MOUNT ROAD, MADRAS

క్రొత్త రకము నాజూకయిన బెనారెస్, బెంగుళూరు చీరెలు వచ్చినవి.
త్వరపడుడు!
తడిపి ఆరవేయుటకు వీలయిన చీరెలు.

Reg. No. 1118 — నిడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Monday, 2-8-43 No. 103

నాకో రబ్బర్ వర్క్స్, కోయంబత్తూరు.
(రైల్వేలకు, యితర పరిశ్రామిక సంస్థలకు, అన్నిరకముల రబ్బరు మరియు యెబోనైట్ సామానులను సరఫరా చేయువారు.)
రేడియేటర్ హోసులు-అన్ని సైజులు-హార్న్ బల్బులు, యిండస్ట్రియల్ & యెలెక్ట్రిషియనుల చేతితొడుగులు, సర్జికల్ చేతితొడుగులు, యెనీమా, స్టైతస్కోపు ట్యూబింగులు, గ్యాస్కెటులు, అన్నిసైజుల, అన్నిరకముల యెబోనైట్ సామానులు. ఇతర వివరములకు వ్రాసి కనుగొనవచ్చును.

భారతసమస్యాపరిష్కారానికి బ్రిటను సంసిద్ధము!

భారతీయుల భేదాభిప్రాయాలే ఇందుకు ప్రతిబంధకం

తమ ప్రయత్నాలు కొనసాగనందుకు లిన్‌లిత్‌గో ప్రభువు విచారం

భారతశాసనసభలో రాజప్రతినిధి ప్రసంగం

ఢిల్లీ, ఆగస్టు 2:—

కేంద్రశాసనసభల సమావేశమందు నేడు వైస్రాయి ఉపన్యసించుచు ఇట్లు చెప్పెను:—

దేశములోని భిన్నపక్షములవారిని వారి నాయకులను ఏకీభవింపజేయుటకై యుద్ధారంభమునుండి మానవమాత్రుడు చేయగల్గిన కృషి యంతయు నేను గావించితిని. బ్రిటిషు ప్రభుత్వమువారికిగల అనుమానములను తొలగింపుటకును, భిన్నపక్షములవారికి సమానాంగీకార మేర్పడుటకు కావలసిన ప్రాతిపదికన్యవహారాంశములను నిర్ణయించుటకును, భిన్నపక్షములవారికిగల న్యాయమైన అభీష్టములను సవ్యమైన కోరికలను మనముందు గానిర్ణయించుటకును నేను చేయగల్గిన కృషి యంతయు చేసియున్నాను. ఈసంగ్రామంతో గడచిన 4 సంవత్సరములలోను మనము చేసిన కృషివల్ల మన గమ్యస్థానమును మనము సమీపింపజాలక పోతిమనే ఆశాభంగము నా మనస్సును పీడించుచునే యున్నది. దేశములోని భిన్నపక్షములవారు స్వపక్షలాభమునే ప్రధానముగా ఎంచుకొన్నారు గాని, యీ నడ్భారతి దేశసమష్టిశ్రేయము ప్రధానవిషయముగా గమనించలేదు. పరస్పర విద్వేషములతోను, స్వసమీభిమానములతోను ప్రవర్తించిరేగాని, స్వదేశంకంటె, స్వదేశము ప్రధానమైనదిగా భావించి యుండలేదు. దేశాభ్యుదయమునకు యీ భిన్నపక్షముల అంతర్విభేదమైన వ్యవధాను లీకము ప్రతిబంధకముగా నున్నవి.

యుద్ధ సమస్యలు

నేను 7½ సం॥ యీ వైస్రాయిపదవిని వహించాను. ఈ 7½ సం॥ కాలంలో చాలా పెద్ద ప్రధానమైన రాజకీయ సమస్యలు యెదురొక్కన్నవి. గత 4 సం॥ నుండియు భారతదేశమును శత్రువుల దాడినుండి రక్షించుటకై భారతదేశ సైనికబలమును కేంద్రీకరించవలసివచ్చినది. మన మెట్ట సైన్యమును, నౌకాదళమును, విమానదళమును వృద్ధిచేసి కట్టుదిట్టమైన క్రమశిక్షణలో ఉంచవలసిన అగత్యము కలిగినది. మన అంగబలము, సకలవస్తు సామగ్రులను దేశరక్షణకై ఆయత్తముచేయవలసివచ్చినది. భారతదేశము యుద్ధావసరములకు చాలా దివ్యంగా తోడ్పడినది. మిత్రరాజ్యాలకు భారతదేశ మొసంగిన సహాయమునకు భారతదేశం గర్వింపదగియున్నది.

కార్యవర్గంలో మార్పులు

భారతదేశ రాజ్యాంగ విధానంలో ఏమి కోరినంత మూలనాభివృద్ధి కలుగలేదు. కాని యీ యుద్ధకాలంలో మనప్రభుత్వ వ్యవహార చక్రమందు చాలా ముఖ్యమైన విశేషఫలితి ప్రయోజనంగల మార్పులను కొన్నింటిని చేయగల్గితిని. ఈ దేశ ప్రభుత్వమునందు పాల్గొనుటకు దేశంలోని పెద్దజాతీయ పక్షములవారిని నేను ఒప్పించజాలకపోయిన మాట నిజమే కాని, ఇండియాప్రభుత్వ కార్యవర్గము చాలావరకు మార్పు చేయబడినది. ఇదివరలో కార్యవర్గ సభ్యులు 7 మంది మాత్రమే ఉండిరి. వారిలో అధికసంఖ్యాకులు అధికారవర్గమునకు చెందినవారే. కాని యిప్పుడు యీ ప్రభుత్వకార్యవర్గమునందు 14 మంది సభ్యులు కలరు. వీరిలో 11 మంది అనధికార సభ్యులై యున్నారు. సర్వసేనానితో సహా 4 గురు మాత్రమే యూరోపియనుసభ్యులుగా ఉన్నారు. ఈ కార్యవర్గమునందు వివిధపక్షముల తొలూకు ప్రతినిధులు ఉన్నారు. ఈ ప్రాతినిధ్యము చాలా సవ్యంగా ఉన్నది. అందు కొట్టి సందేహమున్నూ లేదు.

దక్షిణాఫ్రికా భారతీయ సమస్య

దక్షిణాఫ్రికాలోని భారతీయుల కేర్పడిన చిక్కులు నాకు చాలామనస్తాపమును కలుగజేస్తున్నాయి. ఆ వ్యవహారాన్ని గూర్చి ఇండియాప్రభుత్వంవారు శ్రద్ధతో గమనిస్తున్నారు.

దేశంలోని ఉత్పత్తి

దేశంలోని వస్తుసామగ్రుల యుత్పత్తి యుద్ధావసరమునుబట్టి వృద్ధిచేయబడినది. వ్యవసాయంకూడా వృద్ధిచెందిన గ్రామాలలోని రైతుజనానికి, బస్తీలకు కావలసిన సరకుల సప్లయికి లోపంలేకుండానే, యుద్ధావసరములకు కావలసిన వస్తుసామగ్రులను ఎక్కువగా సప్లయిచేయవలసి యున్నది.

కాని, యుద్ధకాలము గడచిన పిమ్మట శాంతిసమయంలో యీ అభివృద్ధినే దేశాభ్యుదయం కొరకున్న ప్రజల జీవిత సౌఖ్యాసాధనమును పెంపొందించుటకు ఉపయోగించవలసివచ్చును. యుద్ధానంతరం జరిగే అభ్యుదయాభివృద్ధి ఆయాదేశావసరములను బట్టియు, యుద్ధకాలంలో ఆయా దేశాలకు కలిగిన కష్టనష్టములను బట్టియు ఉండును.

ప్రభుత్వంవారి కంట్రోలుఆర్డరు ఫలితంగా అన్నిరకముల వస్త్రములకును ధరలు తగ్గినవి. చిల్లర, అమ్మకములలో కొన్నిచోట్ల కూటికి 40 వంతు కూడా ధరతగ్గెను.

దేశంలోని ద్రవ్యచలామణి హెచ్చుసండా ఒకస్థిర ప్రమాణంలో ఉంచుటకు గవర్నమెంటువారు శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నారు.

ద్రవ్యవలామణి తగ్గింపు

దేశంలో సరకుల వ్యాపారద్వారా హెచ్చులాభాలు తీసికొనకుండా, ధరలను పెంచకుండా చేయుటకై తద్వారా ప్రజల జీవితమునకు కష్టములు కలుగకుండా చేయుటకై సంఘసంగ్రహ దాయకమైన వ్యాపారపద్ధతులు ననుసరించేవారికి శిక్షలు విధింపబడుచున్నవి.

ఈ చర్యలవల్ల మంచి ఫలితం కన్పిస్తోంది. కాని యింతమాత్రంచేత వ్యవహారములన్నియు చక్కబడినవని మనము సంతోషింపరాదు. ఇంకా, పట్టుదలతో దేశంలోని ధరలు హెచ్చకుండా చాలా పట్టుదలతో పోరాడవలసియున్నది. దేశంలోని ఆర్థిక రక్షణకై ఈ కట్టుదిట్టములను చేయవలెను. ఇందుకు నాయక ప్రముఖులందరును తోడ్పడవలెను.

అంతర్జాతీయ ప్రతిపత్తి

అమెరికాలోను చైనాలోను ఇండియాప్రభుత్వ ప్రతినిధులను నియమింపబడిరి. అమెరికా ప్రభుత్వ ప్రతినిధి ఇండియాలో నియమింపబడెను. బ్రిటిషు యుద్ధమంత్రివర్గంలో ఒక సంవత్సరంపైగా భారతదేశ ప్రతినిధి ఉన్నాడు. యుద్ధ సంబంధమైన వ్యవహారతంత్రములలో భారతదేశము చాలా సన్నిహిత సాహచర్యం కలిగియుండుచున్నది.

భారతదేశ సేనలు ఖండాంతర సీమలందు చాలా బాగాపోరాడి పేరు ప్రఖ్యాతి పొందుచున్నవి. ఈవిధంగా భారతదేశంయొక్క అంతర్జాతీయ ప్రఖ్యాతి పెంపొందుచున్నది.

రాజ్యాంగ సంస్కరణలు

ఇన్ని విధాలుగా యుద్ధానికి తోడ్పడి ప్రతిష్ఠగడించుచున్న భారతదేశం రాజకీయస్వాతంత్ర్యము విషయములో పురోభివృద్ధి కన్పించకపోవడం వారికు చాలా విచారమును కలుగజేయుచున్నది. ఈవిషయంలో నేనుగాని బ్రిటిష్ గవర్నమెంటుగాని ఉత్సాహమును సద్భావమును కనబరచుటలేదని చెప్పుటకు వీలులేదు. ఈ యుద్ధారంభమునుండియు దేశంలోని వివిధ భిన్నపక్షముల వారిని ఏకీభవింపజేయుటకున్నూ వారితో బ్రిటిషు గవర్నమెంటుకు గల అనుమానము తొలగించాను. వివిధపక్షములవారు ఏమేమి కావలెనని న్యాయంగా సవ్యంగా కోరుచున్నారో, ఎవరెవరు ఏమేమి కావలెనని వాదించుచున్నారో ముందుగా నిర్ణయించాను. అట్టి కోరికలను యీ డిక్లరేషనే వారు స్వపరిపాలనా విధానమునకు పూనుకొనెదమని అన్నారు. అట్టి ప్రాతిపదిక భిన్నపక్ష వాంఛితములను నిరూపించి యున్నాము.

పత్రికల వైఖరికి కృతజ్ఞత

పత్రికలకు సంబంధించిన విషయములలో నవీక భేదాభిప్రాయములు, దురభిప్రాయములు ఉదయించియుండవచ్చును. కాని,

(4..వ పేజి చూడుడు)

ఇటలీ ఉత్తరభాగం జర్మనీ ఆక్రమించింది

క్రీటులోని ఇటలీ సైనికులు నిరాయుధులుగ చేయబడిరి

సిసిలీనుండి ఉపసంహరించుటకు జర్మనులకు సౌకర్యములు

లండను, ఆగస్టు 1:—

గ్రీసుకు సమీపమున నున్న క్రీటుద్వీపములో ఇటాలియను నౌకమందున్న భాగములోని ఇటాలియను సేనను జర్మనీ తన వశమందున్న క్రీటుభాగమునకు మంచితనముగా రప్పించి దాని ఆయుధపరికరములు నన్నిటిని లాగికొనెను. ఇటలీ ఒకవేళ యుద్ధము విరమించుచో ఈ సేన ఇటలీకి తిరిగిపోకుండ ఇది తగిన బందోబస్తు. క్రీటులోని ఇటాలియనుసేన ఏమేమి చేయవలెనో జర్మను సైనికాధికారులే ఆజ్ఞాపించుచున్నారు. వినక యెదురుతిరుగువారిని కాల్చి చంపుచున్నారు. కొంతమంది ఇటాలియను ఫిరంగిదళముల అధికారులు గౌరవమే ప్రధానముగా ఎంచి జర్మనుల ఉత్తరువులను తిరస్కరించరని తెలియుచున్నది.

ఉత్తర ఇటలీ ఆక్రమణం

ఇటలీ ఉత్తరభాగంలో సైనిక ప్రాముఖ్యతగల స్థలములను జర్మనీ ఆక్రమించినవని చెప్పవచ్చును. హిటలైపై సంపూర్ణాధికారము కలిగియుండి నాటి రక్షణకు తానుబాధ్యత వహించును.

జర్మనీపట్ల ఇటలీ భయభక్తులు

ఇటలీని జర్మనులు ఇంత తృణీకారభావముతో చూచుచున్నను, జర్మనీపట్ల ఇటలీ నూతన ప్రభుత్వం చాలా భయభక్తులతోనే నడచుకొనుచున్నది. సిసిలీనుండి జర్మనుసేన వెనుకటివలె కుసంగతులు కలుగజేయుచున్నదని అబ్జర్వర్ రేడియో చెల్లడించెను.

ముసోలీనీ కుటుంబీకుల అరెస్టు

కవుంటు కియానోకూడా

ఇటలీ అంతరంగిక వర్తమానములు

లండను, ఆగస్టు 1:—

ముసోలినీభార్య డాన్నారాసెల్, కొడుకు విట్టోరియో, విధవ కోడలు, మనుమరాలు ఎడ్డా, అల్లుడు కౌంటుకియానో, వీరుకాక, ఇతర బంధువులు అందరు అరెస్టయినట్లు స్వీడిష్ పత్రికయగు స్వెన్స్కా డాగ్ బ్లాడెట్ ద్వారా సమాచారము వెలువడినది. ముసోలినీని, ఇటాలియను ప్రధాన సైనికాధికారిగా నుండిన కావలెరోగారిని, గాలియజ్జీగారిని ఇటలీలో బ్రాషికోటలో నిర్బంధించిరనికూడ ఆపత్రికయే ఎరిగించెను. ముసోలినీ ఫాసిస్టుపార్టీ బ్రాబల్యమునకు రాకముందు, ఇది ఫాసిస్టులను ఉరితీయుచుండిన చోటు.

విమానదాడుల భయంకరం

ఇంతవరకు ఇటలీ యుద్ధము విరమించుమాట కెప్పుకపోవుటచేత, మనల విమానదాడులు ఇటలీపై తీక్షణంగా ప్రారంభిమవుతని మిత్రమండలి చేసిన హెచ్చరికకు ఇటాలియనుప్రజల గుండె జారిపోయెను. ఇటలీ ఉత్తరభాగములోని సైనికప్రముఖ్యతగల ఫ్యాక్టరీలను మెలానో మొదలగు పట్టణాలవారు ఖాళీచేసి బారులుకట్టి బయలుదేరుచున్నారు. నిన్నరాత్రి సుమారు 50 లక్షల మంది ఈవిధంగా నిర్గమించియుండిరి.

ఇటలీ - యుగోస్లేవియా

ఇటాలియను రాజు తొలగిపోయెను

న్యూయార్క్, ఆగస్టు 1:—

యుగోస్లేవియాలో భాగమగు క్రోషియాను 1941 లో జయించినపుడు ఇటలీ సార్వభౌముడు విక్టర్ ఎమ్మానుయేల్ అచ్చట రాజుగా నియమించెను. ఇటలీ సార్వభౌముల అభిమాన ఇష్టుడు పోపులీ టోగారు అచ్చట ఆయన ప్రాబల్యతత్వమును త్యజించిరి. వచ్చిన కేసులు అచ్చట నెలకొల్పియుండిన దీక్షితులు ప్రభుత్వమున కధిపతియగు పావెలిచ్‌గారి మార్పును ఆమోదించినట్లు తెలిసినది.

ఇటలీ సంధిసూచనలు పంపలేదు

వదంతులు లబ్ధమని బ్రిటిషు అధికారుల ప్రకటన

అర్హవయస్కులు, సేనలో చేరవలెనని ఇటాలియనుల కుత్తరువు

లండను, ఆగస్టు 1:—

తనకు బ్రిటను తెలిపిన సంధిపరతులకు ప్రత్యామ్నాయంగా ఇటలీ కొన్నిపరతులు బ్రిటిషు ప్రభుత్వమునకు తెలిపెనని లండనులో వదంతులు వ్యాపించినవి. ఈ వదంతులు సత్యములావని బ్రిటిషు ప్రభుత్వాధికారులు ముఖతా ఎరుగపర్చెను. ఇటలీ సంధిపరతులు పంపినట్లు జాడగానైనా తమకు తెలియదని బ్రిటిషు ప్రభుత్వాధికారులు చెప్పిరి. ఇట్టి వదంతులకు ఇటాలియనులే కారకులైయుందురని బ్రిటిషు ప్రభుత్వాధికారుల అభిప్రాయము. బ్రిటను తానుపెట్టిన పరతులు తగ్గించుకొనునా తక్కువ పరతులకొప్పుకొనునా అను సంగతి తెలియుగోరి వారే ఈ వదంతులను పుట్టించి యుండవచ్చును.

ఇటాలియనుల కుత్తర్వు

1927-వ సంవత్సరమునుండి 1942-వ సంవత్సరంలోగా సేనలో చేరదగ్గ వయస్సు వచ్చినవారందరు, సేనలో చేరవలెనని ఇటలీ నూతనప్రభుత్వాధిపతి యగు బడాగ్లియోగారు ప్రజల కుత్తరువునిచ్చిరి.

తటస్థదేశములకు అమెరికా హెచ్చరిక

"ముసోలినీ హిట్లరు తోడులుగాని వారి సహచరులుగాని పారిపోయి వచ్చినచో తటస్థదేశములు నోటియ్యరాదు. వారినిపట్టి మిత్రమండలి శిక్షింపదలచుచున్నది. అందుచే తటస్థదేశము లట్లంకి కల్పించకూడదగు." అని తటస్థదేశములలోగల అమెరికా సంయుక్తరాష్ట్రములరాయబారులకు ప్రభుత్వములకు స్వష్టపరచుచున్నారు. టర్కీ, స్వీడెను, స్పెయిను, పోర్చుగల్, స్విజర్లాండు, అర్జెంటైనా ప్రభుత్వములకును పోపుగారికిని ఈసంగతి విశదపరుపబడినది. ఈ దేశములలోని బ్రిటిషు రాయబారులును బ్రిటిషుప్రభుత్వముతరపున ఇట్టి హెచ్చరికనే పిరి. స్వీడెను టర్కీలతో, రష్యాకూడతన రాయబారులచేత ఈసంగతియే చెప్పించుచున్నది. అమెరికా సంయుక్త రాష్ట్రములు దక్షిణ బ్రెజిలు అను ఎయిరునుమాత్రము హెచ్చరిక చేయలేదు. బ్రిటిషు దిగ్బంధనంలో ఇమిడియున్న ఎయిరుకు ముసోలినీ హిట్లరు తోడులుగాని అనుచరులుగాని చేరుకొనుట సంభవము కాదని నమ్మకము కుదురుటే ఇందుకు కారణము.

యూక్రేనులో జర్మనుల విజృంభణ

ఓరెలుపై వత్తిడి తగ్గించుటకు

మాస్కో, ఆగస్టు 1:—

మాస్కోరంగ దక్షిణభాగములో ఓరెలు నగరమును ముట్టడించు సోవియటుసైన్యంలో కొంతభాగమును అచ్చటినుండి ఆకర్షించి ఆనగరమునకు వత్తిడి తగ్గించు నుద్దేశ్యంతో జర్మనులు యూక్రేనురంగమున వారాషిలాగ్రాడుకు 40 మైళ్ల పైర్వతిగా మ్యూనిచ్ యుద్ధము ప్రారంభించి పట్టుదలతో కొనసాగించుచున్నారు. రెండు పూర్తి టాంకు డివిజనుల నిక్కడ లేను కాల్బలమునకు సహాయముగా వాడి సోవియటు సేనలను భేదించుట వారి ప్రయత్నము. ఇచ్చట సోవియటు సేనపైన చాలాచోట్ల దాడులు సాగించిరి. అవి ఇంతవరకు నిరర్థకమైనవి. కాని నష్టంలక్ష్యము పెట్టకుండ వారు దాడులను తీవ్రతర మొనరించుచున్నారు.

ఓరెలు యుద్ధము

ఓరెలునగరమునకు 10 మైళ్ల దూరంలోగా చాలాచోట్ల రష్యనుసేనలు విడిసియున్నవి. దక్షిణదిశను నగరము వంకపతితిరోగమనము సాగించు జర్మనులకు యుద్ధసామగ్రినికూడ వాతీసికొని పోవుటకుగాని నాశనము చేయుటకుగాని వ్యవధి ఉండుటలేదు. అంత శీఘ్రంగా రష్యనులు వారిని జెన్నాడుచున్నారు. వారువదలి పెట్టిన యుద్ధసామగ్రి సోవియటుసేనలు వశపరచుకొని వాడుకొనుచున్నవి. ఇంతవరకు ఇచ్చట శత్రుతిరోగమనంలో ఒక ఆలోచన, క్రమము, పద్ధతి యుండెను. ఇప్పుడు ఆవిధంగాయుండి వెల్లా చెదరై ఎచ్చటి సామగ్రిని అచ్చట దిగవిడిచి పారిపోవుచున్నారు.

ఓరెలు - బ్రియాన్స్క్ రైలుమార్గంపై యుద్ధం

ఓరెలునకు వాయవ్యమున ఓరెలు-బ్రియాన్స్క్ రైలుమార్గమును రష్యనులు సమీపించి ప్రయత్నముగా యుద్ధము సాగించుచున్నారు. బ్రియాన్స్క్ రైలు స్టేషను వారి ప్రధాన లక్ష్యము.

ఓరెలుపట్ల సుమారు నూరు స్థలములు గ్రొత్తగా పట్టుపడినట్లు సోవియటు ప్రకటనలో కలదు.

వాతావరణం మరల వికటించినది

రష్యనులు ఓరెలు నగరముయొక్క కనుమాపుమేరలో నున్న ఈ సమయమున వాతావరణస్థితి వారికి తోడ్పడుటలేదు. ఇంతవరకు శుభ్రముగానున్న ఆకాశము మేఘావృతమై కడవలతో గ్రుమ్మరించుచున్నది. ఉరుములు మెరుపులు భయంకరముగా నున్నవి. పిడుగులు పడుచున్నవి.

లెనిన్‌గ్రాడు రంగం

ఉత్తర రష్యాలో లెనిన్‌గ్రాడు రంగమున లెనిన్‌గ్రాడునగరమునకు 30 మైళ్ళ దూరమున మోస్కో గా నున్న ఉంగాకొరకు సోవియటుసేన ఇరువల ప్రారంభించిన యుద్ధము యొక్క తీవ్రత ఇప్పుడు తగ్గిపోయినది. ఒక ముఖ్యమును కొంతమాత్రము సోవియటు స్వాధీనమునకు వచ్చెను.

జూలై 31 వ తేదీ 70 శత్రువిమానములను నాశన మయ్యెను. 97 శత్రువిమానములను నాశన మయ్యెను.

ఆగష్టుతీర్మానం

రద్దుచేయు సూచనను గాంధిగారు చేయలేదు

గాంధీ-వైస్రాయి లేఖలపై స్టేటు కౌన్సిలులో ప్రస్తావన

సర్ జోగీంద్ర సింగుగారి రాజీనామా?

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, జూలై 31:—

గాంధి - రాజప్రతినిధి ఉత్తరప్రత్యుత్తరముల విషయమై పి. ఎస్. సత్యమూర్తిగారు రాబోవువారం స్టేట్‌కౌన్సిలులో ప్రశ్నింపనున్నాడు. ఆగష్టు తీర్మానమును రద్దుచేయు సూచన గావించు లేఖను యింతవరకు గాంధి మహాత్ముడు వ్రాయలేదని నాకు రూఢిగ తెలియుచున్నవి. గాంధిమహాత్ముడు హోం డిపార్టుమెంటుతో గావించిన ఉత్తరప్రత్యుత్తరములు ముఖ్యముగా ఇండియాప్రభుత్వంవారు ప్రచురించిన 'కాంగ్రెస్ బాధ్యత' అను చిన్న గ్రంథమునకు సంబంధించియున్నవి.

సర్ జోగీంద్రసింగురాజీనామా

ఆరోగ్యము సరిగా లేనందువల్ల గవర్నరుజనరలు కార్యవర్గమునందలి విద్య, ఆరోగ్య, భూశాఖసభ్యుడగు సర్ జోగీంద్ర సింగుగారు త్వరలో రాజీనామా నిచ్చునను వదంతు లిచ్చుట వ్యాపించియున్నవి. ఆయనస్థానే యెవ్వరిని నియమింపవలెను విషయమును రాజప్రతినిధి విచారించుచున్నాడు. సర్ జోగీంద్ర సింగుగారు నిక్కు గనుక ఆయనస్థానే నిక్కు మతస్థుని నియమింపవచ్చునని తలచుచున్నారు.

యుద్ధానంతర పునర్నిర్మాణము

యుద్ధానంతర పునర్నిర్మాణము విషయమై సర్ జే. పి. శ్రీవాస్తవాగారు భారతశాసనసభలో, స్టేట్‌కౌన్సిలు సభలయందు ప్రకటన చేయుచున్నారని తెలియుచున్నది. రాజప్రతినిధి అధ్యక్షతను, సర్ శ్రీవాస్తవాగారి ఉపాధ్యక్షతను కార్యనిర్వాహక వర్గము యొక్క యుద్ధానంతర పునర్నిర్మాణ ఉపసంఘ మొకటి యేర్పరుపబడియుండె నని పాఠకులకు జ్ఞాపకముండును. గవర్నరుజనరలు ఆమోదించు ఉపసంఘ సూచనలను అమలుచేయుటకు స్టర్లింగు నిలువలనుండి కొంత ద్రవ్యము గూడ ప్రత్యేకింపబడియుండెను.

చైనాఅధ్యక్షుని నిర్యాణము

చుంకింగ్, ఆగస్టు 2:—

చైనా అధ్యక్షుడు డా॥ లిన్ సెన్‌గారు కీర్తిశేషులయినారు.

జెనరలు చాంగ్ కైషేక్‌గారు కొత్త అధ్యక్షుని నియామకం జరుగువరకు అధ్యక్ష కర్మముల నిర్వర్తింతురని ప్రకటింపబడినది.

మానవస్త్రీని వెండ్లాడ ప్రయత్నించుచున్న సర్పము

కటకు, ఆగస్టు 1:—

ఈవారి అయిదు గ్రహములు ఒక రాసిలో చేరుతాయి దానిని పంచగ్రహకూటం అంటారు దీనివల్ల యీవారి దేశంలో యేదో ఒక గొప్ప అసాధారణమైన ఫలితం కలుగుతుంది అని జ్యోతిష్యులు చెప్పారు.

పూరీజిల్లాలో ఒక మగపాము తిరుగుతూ వుంది. దానికి పెళ్లాము కావాలట. తాను పెళ్లాడడంకోసం అది ఒక స్త్రీకోసం వెదుకుతూవుంది అనేవదంతి చాలా హెచ్చుగా వుంది.

ఆహారపదార్థాలు దొరకడం కష్టమైన కొద్దికొద్దిగా వాటిధరలు అపరిమితంగా పెరిగిపోయిన పంచగ్రహకూటం వల్ల ఉపద్రవం కలుగకుండుటకై గ్రహశాంతి చేసేనిమిత్తం ధనవంతులు చాలామంది హరినామ సంకీర్తనలు హోమాలు మొదలైనవాటినిచేస్తున్నారు. బీదలకున్ను వికలాంగులకున్ను అన్నదానంచేస్తున్నారు.

పెట్టుబడిధనవం సంస్థానములకు వెళ్లకుండాచేయం ప్రయత్నము

పెట్టుబడిధనమును బ్రిటిషు ఇండియానుండి సంస్థానములకు వెళ్లకుండచేయుటకై ప్రభుత్వమువారు తగుచర్యలు గైకొనుచున్నారు. ఇందుకై ప్రభుత్వమువా రవలంబించుచున్న పద్ధతులలో నొకటి. గ్రాంట్ డిఫెన్సుఆఫ్ ఇండియా ఆర్డర్లు క్రింద సంస్థానములయందలి కంపెనీలు బ్రిటిషు ఇండియాలో పెట్టుబడి ధనము సంపాదింపకుండ చేయుటయై యున్నది. చాలాకంపెనీల కిదివరకే యిట్టి అనుమతి నిరాకరింపబడెను. ఐనను ప్రభుత్వమువారి ప్రణాళికలో లోపములు కలవు. డిఫెన్సు రూల్సునను పరిధి, కంపెనీలు గ్రాంట్ పెట్టుబడిధనము సేకరింపకుండా చేయవచ్చును. కాని ద్రవ్యము వాటాలమూలకముగా సంస్థానములలో సేకరింపబడినను, ఈ వాటాలను కంపెనీలు మరల అమ్ముకుండాచేయు అధికారము ప్రభుత్వమువారికి లేదు. కనుక సంస్థానప్రజలు, సంస్థానములో స్థాపింపబడిన కంపెనీవాటాలన్నిటిని కొని, వానిని బ్రిటిషు ఇండియాలో మరల అమ్ముకొనవచ్చును. ఈ విషయమును అధికారులు పరిశీలించుచున్నారని తెలియుచున్నది.

సీసా 1 కి 1 రూపాయి.

అమ్మకము

రెండు డబుల్ పత్తిగిరికలు, 8 కంచిలు, 2-18 అడుగులు జంట్లైన 6" పైపులు (Pipes) అమ్మడానికి సిద్ధముగా నున్నది. కావలసినవారు B. R. వెన్నముల్లప్ప, బెళగుప్ప, Kalyandrug Post కు వ్రాయవలసినది.

ప్రకటన

గుంటూరుజిల్లా నత్తెనపల్లి తాలూకా కోగంటిపాలెం అగ్రహారం గ్రామ కాపురస్తుడు నాతండ్రియైన చింతలపాటి గోపాలకృష్ణశాస్త్రిగారు (వరపు) గోపాలకృష్ణయ్య కొంతకాలమునుండి మతిచెడి తిరుగుచున్నాడు. కాబట్టి వారివలన యెట్టి దస్తావేజులుగాని ప్రామిసోర్లువగైరా కాగితములుగాని వ్రాయించుకొని అక్రమలాభము పొందదలచిన వారికి ప్రయోజనమేమియు కలుగబోదనియు అట్టి కాగితములేవి గాని చెల్లజాలవనియు యెల్లరకు యిందుమూలమున తెలియజేయడమైనది.

చింతలపాటి వెంకటేశ్వరశాస్త్రి

పోయినది

శ్రీ బాలకృష్ణా రైసు వర్కింగు కంపెనీ, రేపల్లె

బ్లిందు మూలమున తెలియజేయునదేమనగా, ది 25-7-48 ఆదివారంరోజున రాత్రి గుంటూరునుంచి 10-30 ఘంటలకు తెనాలికి బయలుదేరు బండిలో ప్రయాణం చేయుచుండగా యింటరుక్లాసు బండిలో మామిల్లు తాలూకు తెల్లబియ్యం పట్టుబుక్కు పోయినది. సదరు బుక్కు మాకు చేర్చినవారికి బహుమతి యివ్వబడును.

బి. గోపాలకృష్ణయ్య, మేనేజరు

నోటీసు

శ్రీ శాయిబాబా పిర్దీ సంస్థానము యొక్క సంస్థానసంఘమువారు భక్తులు కెల్లరకు ఇందుమూలముగా ప్రకటించునదేమనగా, ఎస్. ఎస్. ఖర్‌కార్‌గారు, 37, ఛారియరోడ్డు, తానా, తమ కోరికపైన కమిటీవారిచే సదరు పదవినుండి విడుదల చేయబడిరి. వారి స్థానే శంకరరావు, డి. బల్వాల్లి, వంకోలా శాంతాక్రజ్, బొంబాయి నెం. 28, ఆనరరీ సెక్రటరీగా నియమింపబడి యున్నారు. అనుమతిని,

ఎస్. ఎస్. ఖర్‌ఖార్,
సంస్థాన్ ఎక్స్-ఆనరరీ సెక్రటరీ

వేలం నోటీసు

విజయనగరం యెస్టేటు చీపురుపల్లి, రణస్థలం తాలూకాలగ్రామాలలోని బంజరు భూములు, పెట్టుసాగుకు, అందుల సాగుహక్కు నజరానాకు చీపురుపల్లి మకాంలో 2-8-1948 తేదిని, రణస్థలం మకాంలో 3-8-48 తేదిని బహిరంగంగా వేలం వేయబడును.

కావలయు భోగట్టాకు యెస్టేటు కలెక్టరు వారికి లేక తాణాఅమీనుగారికిగాని వ్రాయవలెను.

చీపురుపల్లి తాణా

		య.	శెం.
1.	చెట్టుపాదిగాం	...	40—30
2.	బూర్జతల్స	...	46—62
3.	గడిమడిదాం	...	50—00
4.	బొండపల్లి	...	18—96
5.	నడింపల్స	...	86—71
6.	గంగందొరపాలెం	...	112—29

రణస్థలం తాణా

		య.	శెం.
1.	కొండములగాం	...	375—61
2.	లూకేరు	...	29—07
3.	కమ్మశిగడాం	...	46—00
4.	అదపాక	...	83—22
5.	సంచాం	...	99—88

(సం.) కె. ఎన్. అనంతరామన్,
ఐ. సి. ఎస్. ఎస్టేటు కలెక్టరు.

ఉచితము

బంగారం ప్రియంకావటంవల్ల లాహోరు ఫాన్సీ న్యూగోల్డు వర్కువారు, తమచే తయారుచేయబడిన ఫ్యాన్సీ న్యూగోల్డు ఆభరణాలను తయారుచేసి ప్రజల కోరికనుయీడేర్చిరి. అందుకని ప్రతి సామాన్యమనిషి వివాహాది శుభకార్యాలకు అసలు బంగారంతో అన్నివిధాలా కూడ తులతూగు యీ ఆభరణాలను ధరించి, ఆడంబరంగా నుండవచ్చును. నెలకు రు. 50 మొదలు రు. 200 వైన, ప్రతిపట్టణంలోను ఏజెంట్లు కావలెను. 2 కి జతగాజులు, ఒకజత కమ్మలు, రెండు ఉంగరాలు, ఒక తాయిత్తు, రు. 6 పంపితే తాంసిల్సుగా పంపబడును. నన్నప్పనిచో డబ్బు వాపసు చేయబడును. ఏజన్సీషరతులు, క్యాటలాగు ఉచితము. 4 (2-80)

FANCY NEW GOLD WORKS,
Post Box 282, (A. P, M) Lahore

గంటలపంచాంగం

స్వభాను సం॥ శ్రావణ శు॥ ద్వితీయ 1948 సం॥ ఆగస్టు 3 మంగళవారం

మం॥ ప్రాతః 1-19 మఘ సా 6-40 శేషర్వం ఉ 7-11 వ వర్జం రా 8-23 ల. శు॥ తృతీయ ఆగస్టు 4 బుధవారం

బు॥ తృ మ 2-59 పుష్య రా 8-53 శర్వం తె 4-37 ల 6-20 శు.



ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ శ్రావణ శు॥ ప్రథమ సోమవారము

సైనికావశ్యకతలు-పశురక్షణ

పాడిపశువులను, వయస్సునందున్న గోగణమును వధ్యశాలలకెరజేయుటవలన, ప్రజారోగ్యమునకును, దేశీయార్థిక జీవితమునకును గలుగుచున్న ప్రమాదమునుగురించి మే మిదివర కనేకసారులు హెచ్చరించియుంటిమి. పాడిపశువుల సంఖ్యయందీదేశము ప్రపంచమునందగ్రస్థానము వహించుచున్నను పాల ఉత్పత్తియందు అనేక పాశ్చాత్య దేశములకంటె అనలే చాల వెనుకబడియున్నది. ఇంగ్లండు జర్మనీలతో పోల్చిన యెడల ఈ దేశమున ప్రజలుపయోగించుకొను పాలపరిమాణము, సగటున చాలతక్కువ. ప్రజలఆరోగ్యమిప్పటికంటె అభివృద్ధినందవలెననినచో, గోగణాభివృద్ధియందు హెచ్చు శ్రద్ధవహింపవలెనియు, ప్రజలు పాలనధికముగ వినియోగించునటులొనర్పవలెననియు, భారత ప్రభుత్వముచే నియమింపబడిన ప్రత్యేకాధికారియే తన నివేదికయందు తెలియజేసెను. అటగాక, ఈ దేశమున ప్రధానమగు వ్యవసాయపరిశ్రమ పూర్తిగ పశుసమృద్ధి, పైననే ఆధారపడియున్నది. పాశ్చాత్యదేశములలో వలె నింకను ఇచ్చటి వ్యవసాయకులు "ట్రాక్టరు"లు మొదలగు యంత్రసామగ్రికలవడలేదు. వారు నుపయోగించిన కొలదిమంది పెద్దరైతులు కూడ, తిరిగి ఎడ్లనాగలికిని, బండియెద్దులకే మరలవచ్చుచున్నారు. అందుచే దుక్కిపశువులరక్షణ, వ్యవసాయపరిశ్రమ కత్యంత మవసరము. అందును, ఆహారధాన్యములను విశేషముగ పండించవలెనని అధికారులు హెచ్చరించుచున్న ప్రస్తుతసమయమున, పశురక్షణ కొరకు ప్రభుత్వమువారెంత శ్రద్ధవహింపవలసి యున్నదో వేరుగ చెప్పనక్కరలేదు.

కాని, భారత శాసనసభయందిటీవల, సైనికావశ్యకతల కనువేర హెచ్చిపోవుచున్న పశువధలనుగురించి, ఇండియా ప్రభుత్వకార్యదర్శి పైసన్‌గారొసగిన సమాధానమును గాంచినయెడల, పశురక్షణావశ్యకతను వారేమాత్రము గుర్తించినటుల కనుపింపదు. సైనిక ఆహారము కొరకు గావింపబడుచున్న పశుక్రయములకును, దుక్కిపశువులు లేక రైతు విడువుపడుచున్న అవస్థలకును సంబంధము లేదని ఆతని వాదము. కాని, శాకాహారులు కాని సైనికులు గత రెండుపత్సరములయందు నీ దేశమునకు లక్షలకొలదిగ వచ్చియున్న విషయమును, వారి ఆహారము కొరకు ఇదివరకు కంటె అదనముగ పశువుల కొనవలసివచ్చినదను విషయమును వారు కాదనలేదు. అయినను, వయస్సునందున్న పశువులను మాంసముకొరకు చంపరాదని "రాయలు ఇండియన్ ఆర్మీ సర్విస్ కోరు"నకు ప్రభుత్వమువారు తత్తరుపు చేసి రనియు, ఈ దేశమునందలి అమెరికను సేనలు ఆ శాఖద్వారా మాత్రమే మాంసమును కొనుచున్నవి గాని, సజీవమగు జంతువులు తాము స్వయముగ గొనుట లేదనియు పైసన్‌గారనిరి. కాని పై యుత్తరువు లెంతవర కాచరణయందమలు జరుగుచున్నవో ప్రభుత్వమువారు చూచుచున్నారో దేశమునందంతను సైనికాహారమునకు ఎంత పశుగణము ప్రతిదినము వధ్యశాలలకెరయగుచున్నదియు "దేశరక్షణ కారణములచే వెల్లడించుటకు వీలులేద"ని పైసన్‌గారు తప్పించుకొనిరి. ఒక్క గయాతీర్థమునందే రోజుకు 4 వేల పశువుల చంపుచున్నారని నియోగిగారు వెల్లడించిరి. ఆంధ్రరాష్ట్రరైతునంఘప్రధాన కార్యదర్శియగు నండూరి ప్రసాదరావుగారు "రాయలసీమలో క్షామపరిస్థితులచే దుక్కిటెడ్లను పాడిపశువులను కసాయి దుకాణములకమ్ముకొనుచున్నారని"రనియు, అందుచే "ఇపుడాప్రాంతాలలో వ్యవసాయమునకుగూడ పశువులు తక్కువైనవనియు వెల్లడించుచున్నారు. కృష్ణా గుంటూరు జిల్లాలలోకూడ మంచిమంచి పశువులను విపరీతమగు ధరలు పెట్టికొని, కసాయి దుకాణములకు తోలుకొని పోవుచున్నా"రనియు "రైతులు గూడ ధనవ్యామోహంచే, అవి కసాయి కత్తులకు గురియగుచున్నవని దెలియక అమ్ముకొనుచుండి"రనియు దెలుపుచున్నారు. మంచిపశువులను వధింపరాదను నిషేధ మములు జరుగుచున్నచో, దేశమునం దిట్టి పరిస్థితు లేర్పడియుండునని పైసన్‌గారనగలరా.

ప్రభుత్వమువారు, దుక్కిపశువులను, పనికివచ్చు ఇతర పశువులను వధింపరాదను ఉత్తరువును కఠినముగ నమలు జరిపినచోనేదప్ప, ఈ దేశమున వ్యవసాయమునకును, రవాణా సౌకర్యములకును గూడ అనతికాలములోనే విశేషనష్టము సంభవించును. ఇట్టి యుత్తరువువలన సైనికపటాలముల ఆహారమునకు చిక్కు గలుగునని తలంపరాదు. సైనికులకు గావలసిన మాంసాహారముకొరకు ఒక్క ఇండియాపైననే అధికారులు ఆధారపడి యుండకక్కర లేదు. అంతగ నవసరమగుచో దక్షిణాఫ్రికా నుండియు, ఆస్ట్రేలియా నుండియు, గూడ కావలసిన సరకును తెప్పించుకొనుట కిపుడు వీలున్నది. మధ్యధరాసముద్ర రహదారి మరల లభించెను. గనుక, అవసరమగువో అమెరికానుండి దిగుమతి చేసికొనవచ్చును. ఏది యెటు లున్నను, ప్రభుత్వమువారు దేశీయార్థికస్థితి కాపాడుటకుగాను వెంటనే పాడిపశువులను దుక్కిపశువులను కసాయివ్యాపారమునకు కొనరాదని నిషేధించవలసి యున్నది.

లోకమాన్య తిలకు వార్షికోత్సవం-అరెస్టులు

బొంబాయి, ఆగస్టు 1:—

స్వర్గీయ లోకమాన్య బాలగంగాధర తిలకుగారి వార్షికోత్సవము నేడు జరుగవలసి వున్నందున బొంబాయిలో చాలా పూరేగింపులు జరిగాయి. ఈ పూరేగింపులలో వున్నవారిలో అయిదుగురిని పోలీసువారు అరెస్టుచేశారు.

పోలీసువారు నిన్న రాత్రి యిద్దరిని అరెస్టుచేశారు. వారియిళ్లను సోదాచేశారు. ఈవాళ పోలీసువారు కొన్నియిళ్లలో ప్రవేశించి వాటిని సోదాచేశారు. ప్రేక్షకులను 8 మందిని అరెస్టుచేశారు. వీరిలో కొందరిని యీమధ్యనే చెరసాలలో నుంచి వదలేశారు.

మెస్సీనాకు 65 మైళ్లలో బ్రిటిషు అష్టమసైన్యం

25 విమానాశ్రయాలు మిత్రుల వశమైనవి

ఉత్తరాఫ్రికా, ఆగస్టు 1:—

కటానియాకు దక్షిణంగా సిసిలీయొక్క తూర్పుకోస్తానుంచి సిసిలీ ఉత్తరకోస్తావరకు విస్తరించిన 60 మైళ్ల యుద్ధరంగంలో బ్రిటిషు సేనలున్నవి, అమెరికను సేనలున్నవి శత్రువు ప్రతిఘటన తీవ్రముగా నుండినప్పటికి, ముందుకు నడక సాగించుచున్నవి. కొద్ది రోజులలోనే ఇచట పెద్ద పోరాటం జరుగవలదు.

అమెరికను 7 వ సేన మెస్సీనాకు 75 మైళ్లదూరంలో ఉంది. బ్రిటిష్ అష్టమసైన్యం మెస్సీనాకు 65 మైళ్ల దూరంలో ఉంది. కటానియాకు ఉత్తరంగా కొన్నిచోట్ల బ్రిటిషుసైన్యం ముందంజవేయుటకు డిట్టా నియోగానికి ఉత్తరంగా కొన్ని రేవుస్థలములను నదిని దాటుటకై ఏర్పాటు చేసికొనెను. అమెరికను సేనకు బ్రిటిషుసేనకు మధ్య కెనడాసేనకూడా ముందుకు సాగుచు వేయున్నది. ఉత్తర కోస్తాలోని పాలర్మోనో నుంచి దక్షిణంగా వ్యాపించిన యుద్ధరంగము యొక్క యు కాటానియా యుద్ధరంగము యొక్కయు జంక్షనువద్దనున్న శత్రుసేనమీదకు కెనడా సేన దండెత్తుచున్నది.

కెటానియా రంగములో జరిగిన భీకర పోరాటమునందు బ్రిటిషు అష్టమసైన్యం శత్రువుకు చాలా హెచ్చునష్టమును కలుగజేసెను.

జర్మను విమానదళము యుద్ధరంగంలోనికి వచ్చుచున్నది

మిత్రసేనలు దండెత్తివస్తూఉంటే జర్మను సేనలు యీశాన్యదిశగా వెనుకకు మరలుచున్నవి ఇప్పుడిప్పుడు జర్మను విమానదళము పగటివేళలందు యుద్ధరంగములోనికి వచ్చుచున్నది.

అమెరికనుసేన నడక మందగించుట

ఉత్తరకోస్తా రస్తావెంట అమెరికను సేన యొక్క నడక మందగించినది. అమెరికను సేన ఇంకను సాన్‌స్టిఫానోకు పడమరగానే యున్నది.

గురువారం రాత్రి ఎట్నాకు నైరృతిగా బ్రిటిషుసేనయున్ను, కెనడాసేనయున్ను కొంత క్రొత్తప్రదేశాన్ని ఆక్రమించినది. ఉదయమునుసరికి రెండు పెద్ద ఎత్తయిన కొండలను ఆక్రమింపగల్గెనని స్వంపమైనరేవు నేయింకను జర్మను లుపయోగిస్తున్నారు. ఆ రేవులోనే తమ సేనలను యింకను దింపుకొనుచున్నారు. అచటను వారి నావలు సేనలను సామగ్రులను దింపుటకు వీలులేకుండా మిత్రవిమానాలు తీవ్రంగా బాంబులు వేయుచున్నవి. మెస్సీనారేవులోని జర్మనుల విమానఘ్న ఫిరంగులు చాలా తీవ్రంగా పనిచేయుచున్నవి.

సిసిలీలో 25 విమానాశ్రయాలు ఆక్రమించబడెను

సిసిలీలో 25 శత్రువిమానాశ్రయములను ఆక్రమించుటవల్ల మిత్రసేనలకు ఇటలీ చాలా అందుబాటులోనికి వచ్చింది. ఇప్పుడాక్రమింపబడిన విమానాశ్రయములలో పెద్ద బాంబువిమానాలు దిగవచ్చును. కనుక గతరాత్రి ఇటాలియనుప్రజలకు చేయబడిన హెచ్చరికప్రకారంగా ఇటలీమీద విమానదాడులను సాగించి మిత్రవిమానాలు బాంబులను వేసివచ్చుటకు యీ విమానాశ్రయాలు చాలా అనుకూలముగానున్నవి.

కటానియా రంగం

కటానియా మైదానమునకు చేరువలో నున్న ఒక కొండవద్ద కెనడాసేన యిప్పుడు పోరాడుచున్నది.

ఇటాలియనుప్రభుత్వమిట్లు ప్రకటించెను. శత్రువుల (బ్రిటిష్) యుద్ధనావలు ట్రిటెనియను కోస్తామీదను ఫిరంగులు కాల్చెను. తీవ్రయుద్ధం సిసిలీలో జరుగుచున్నది.

జర్మను న్యూస్ ఏజన్సీ నేడు ఆదివారం రాత్రి ఇట్లు ప్రకటించెను. నిన్న ఉదయం ఒక క్రూయిజరు సిసిలీ తూర్పుకోస్తా ప్రాంతం మీద ఫిరంగులను కాల్చెను.

మిత్రవిమాన దాడులు

నిన్న మిత్రవిమానాలు సిసిలీలోని రహదారుల జంక్షను అగు అడ్రానోమీదను శత్రుసైనికశ్రేణికి వెనుకవైపున ఉన్న రస్తాల జంక్షనుమీదను నిన్న మన విమానాలు బాంబులు వేసెను.

రుమేనియా నూనెగనులపై విమానదాడి

కైరో, ఆగస్టు 2:—

రుమేనియాలో పాల్సెటీ నూనెగనుల మీద ఆదివారంనాడు సుమారు 6 లక్షల పన్నుల ప్రేలుడుబాంబులు చిమ్మబాంబులు మనలిబరేటరు విమానాలు పడవేసెను. 175 విమానాలకుపైగా యీదాడిలో పాల్గొన్నవి.

సిసిలీలో అమెరికను లైరు నోట్లు

విమానములు నోట్లకట్టలును చేరవేసెను

సిసిలీలో మిత్రమండలి ఆక్రమించినభాగములో, అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము అచ్చువేయించిన లైరు నోట్లు చెలామణిలో నున్నవి. వాటికిని, అచ్చటి ఇటాలియను లిదివరకునుండి ఉపయోగించుచున్న లైరునోట్లకును విలువ యొకటేఅని నిర్ణయింపబడుటచేత రెంటికి అభేద మేర్పడినది. ప్రజలు ఇటాలియను లైరు లిచ్చి అమెరికనులైరులు తీసికొనవచ్చును. సిసిలీలో మిత్రమండలి పురోగమనము సాగించుచుండగా 2 అమెరికను విమానములు ఈనోట్ల కట్టలను రహస్యంగా మోసికొనివచ్చి అచ్చటికి చేర్చెను. ఒక డాలరుకు 100 లైరులనియు పౌనుకు 400 లైరులనియు మారకపురేటు అమలు జరుగుచున్నది. నోట్ల సంఖ్య హెచ్చి ద్రవ్యోల్బణ పరిస్థితి ఏర్పడకుండ అమెరికనువారు లైరు నోట్లు తగు మాత్రమే ముద్రించిరి.

అమెరికా బడ్జెటు

వచ్చేయేడు యుద్ధవ్యయం పదివేల కోట్ల డాలర్లు

వాషింగుటను, ఆగస్టు 1:—

1944 సంవత్సరమున అమెరికా బడ్జెటును గూర్చి రూజువెల్టు అధ్యక్షుడు యీరాత్రి ప్రకటనచేస్తూ రాబోవు సంవత్సరములో కూడా యుద్ధవ్యయముక్రింద 10,000 కోట్ల డాలర్లు ప్రత్యేకింపబడియున్నట్లు తెలిపిరి. ఋణాలు, పన్నులు, ట్రస్టులనిధులకు ఇవ్వవలసిన మొత్తాలుగాకుండా యీసాలలో మొత్తం వ్యయం 10,600 కోట్ల డాలర్లలోటు వచ్చునని ఎంచబడుచున్నది. లోటు తగ్గించుటకు కొత్తపన్నులను విధిస్తూ కాంగ్రెసుశాసనాలు చేసినయెడల అది తగ్గును.

ఆరబ్ దేశాల సమాఖ్య

ఈజిప్టు ఇరాను ప్రధానుల సంప్రదింపులు

కైరో, ఆగస్టు 1:—

మధ్యప్రాచ్యమున ఆరబ్ దేశాలన్నీ ఒక సమాఖ్యగా చేసే విషయమై అలెగ్జాండ్రియాలో ఈజిప్టుప్రధాని నహాస్‌పాషాగారితో ఇరాకుప్రధాని జనరలు నూరీసయ్యద్ పాషాగారు సంభాషణలు జరిపిరి. ఈ సంభాషణలలో కొంత ఏకాభిప్రాయం ఏర్పడేయెడల ఆరబ్బుల సమావేశం రాబోవు డిశంబరుమాసమున కైరోలో బహుశా ఏర్పాటు కావచ్చునని యెంచబడుచున్నది.

ప్రథమమున ఈ సమాఖ్య రాజకీయ విషయములం దెట్టి జోక్యము కలుగజేసికొనదనియు, విద్య, సాంఘిక ఆరోగ్యాది వ్యవహారాలలో మాత్రము అరబు రాజ్యాలకన్నిటికి ఒకటే విధానం అమలు జరుప ప్రయత్నించుననియు తెలియుచున్నది.

మెయిస్కీగారి కొత్త ఉద్యోగం

లండను, ఆగస్టు 1:—

మాస్కోలోని రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు తెలుపుచున్నాడు:—

సోవియటు విదేశ వ్యవహారాల పైస్ కమిషనరుగా ఇటీవల నియమింపబడిన యం మెయిస్కీగారు సోవియటు విదేశాంగ కార్యాలయంలో అతి ముఖ్యమైనపని చూచుకొనుచుందురని తెలుస్తున్నది. వారు బ్రిటనులో చాలాకాలము ఉండి అక్కడి వ్యవహారాలు బాగా తెలిసినవారగుటచేత యీ కొత్త ఉద్యోగమున వారి అనుభవం ప్రయోజనకారిగా నుండును. అదియునుగాక విశేష కార్యభారము నిర్వహించుచున్న యం. మాలటావుగారి పనిని వీరు కొంతవరకు తగ్గించగలరు. పైనిక వ్యవహారాలలో స్టాలిన్‌గారు పూర్తిగా నిమగ్నులై యుండుటచేత విదేశీయ వ్యవహారాలే గాక యితరమగు అనేక పనులు ఉపప్రధానియగు మాలటావుగారు చూచుకొనవలసి యున్నది.

లండనులో క్రొత్త సోవియటు రాయబారి

మాస్కో, ఆగస్టు 1:—

కెనడాలో సోవియటు మంత్రిగా నుండే యం. పోడార్ గుసెవ్‌గారు లండనులో కొత్త సోవియటు రాయబారిగా యం. మెడులస్కీగారికి బదులు నియమింపబడిరని యిక్కడ యాధికారికముగా తెలుస్తున్నది.

బోంబర్గునుండి శరణార్థులు

లండను, ఆగస్టు 1:—

బోంబర్గునగరమునుండి శరణార్థులు తండోపతండములుగా వెళ్లిపోవుచున్నారని డెయిలీ టెలిగ్రాఫు నిన్న ప్రకటించెను.

గాంధీజి ఉత్తరాలను గురించిన ప్రశ్నలు

రామరత్న గుప్తగారి ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 1:—

1948 మార్చినెల నుంచిన్నీ యీ గాంధీజీకిన్నీ యిండియా ప్రభుత్వంవారి హోంశాఖవారికిన్నీ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూనే వున్నాయని లండనులో పార్లమెంటు ప్రజల సభలో యిండియా మంత్రి అమెరిగారు చెప్పారు. దీనినిగురించి అసెంబ్లీలో స్వల్పకాల వ్యవధి ప్రశ్నలడుగుతానని అసెంబ్లీలో నేమనలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి రామరత్న గుప్తగారు హోం మెంబరుకు తెలియజేశారు. స్వల్పకాలవ్యవధి ప్రశ్నలను అంగీకరించాలనందుకు విచారిస్తున్నానని హోంమెంబరు మాక్సువెలుగారు గుప్తగారికి తెలియజేశారు. ఈ అంశమును గుప్తగారు పత్రికలకు వ్రాశారు. హోంమెంబరు యీలాగు చెప్పినందున మామూలు పద్ధతిని ప్రశ్నలడగడం తప్పనత్యంతరం కనపడలేదు. ఈ ప్రశ్నలు అంగీకరించబడినట్లయితే ఆగస్టు నెల 11 వ తేదీవరకున్ను యీ సెషను జరుగుతూవుండేయడల ఆలోజుననే యిని చర్చకు రావు అనికూడా గుప్తగారు పత్రికలకు వ్రాశారు.

గాంధి ఆనే సంభాషణలు

నిరాధారమైన వదంతులు

అకోల, ఆగస్టు 2:—

సిలోనులో ఇండియా ప్రభుత్వప్రతినిధిగా నియమింపబడిన ఆనేగారు సిలోనుకు వెళ్లుటకు పూర్వము గాంధిమహాత్ముని సందర్శించి మాట్లాడెదరని ఇటీవల కొన్ని వదంతులు వ్యాపించెను. ఈ విషయమై నిన్నటిదినం ఇచ్చటికి వచ్చిన ఆనేగారిని పత్రికాప్రతినిధు లుప్రశ్నింప వారిట్లు చెప్పిరి:—"ఈ వదంతులు కేవలము నిరాధారమైనవి. గాంధిగారినిచూడవలయునని నన్నెవ్వరు కోరియుండలేదు."

టెక్సుటైలు బోర్డు ప్రాతినిధ్యం

వస్త్రవ్యాపారస్థులకుగూడ ఉండవలెను

మదరాసు, ఆగస్టు 2:—

ఆంధ్రవాణిజ్యసంఘ కార్యదర్శిగారు టెక్సుటైలుబోర్డునందు ప్రాతినిధ్యం సరిగా లేదనియు 25 స్థానాలలో 15 మిల్లుయజమానులకు 2 కార్మికులకు యిచ్చిరనియు, వస్త్రాలు కొని వాడేవారిని విడిచిన వస్త్రవ్యాపారస్థులకు ప్రాతినిధ్యం యివ్వకపోవుట న్యాయంకాదనియు తెల్పుచు బొంబాయిలోని టెక్సుటైలు కమిషనరుకి లేఖవ్రాసిరి. ప్రత్తిపండించేవారికి, వస్త్రాల ఉత్పత్తిదారులకు, టోకువ్యాపారస్థులకు చిల్లర వ్యాపారస్థులకుగూడ సరిసమానమగు ప్రాతినిధ్యం యివ్వకున్నచో ప్రయోజనం లేదని సూచించిరి. ఋణాలకై తాకట్టునందున్న పరకు అక్టోబరు 31 లోగా విడిపించి తీరాలంటే ఆపూచీ ఋణదాతదా, ఋణం గైకొన్నవారిదా లేక ప్రభుత్వంవారు ఆ పరకు తీసుకొని తామే అమ్మవేస్తారో, ఏదో స్పష్టంగా తెలుపాలని కోరిరి.

ఆగస్టునుండి గూడ వస్త్రాలకు గరిష్టధర నిర్ణయించడం మంచిదనిరి. ఇప్పటి ప్రత్తి ధరనిబట్టి వస్త్రాలధర నిర్ణయించాలనిరి.

ఉద్యోగుల మార్పులు

ఎస్. శంకరయ్యరుగారు, బళ్లారి తాశీల్దారు ద. కనకరాకమర్నలు టాక్సు ఆఫీసరుగా నియమింపబడిరి.

ఆర్. సి. దత్తోగారు చిత్తూరుజిల్లా కలెక్టరు, కోయంబతూరు కలెక్టరు పెర్నవల అసిస్టెంటుగా మార్చబడిరి.

ఆర్. కోటీశ్వరరావుగారు కోయంబతూరునుండి గుంటూరు డిస్ట్రిక్టుకలెక్టరుగ మార్చబడిరి.

సి. లక్ష్మీనారాయణగారు కర్నూలునుండి తంజావూరు డిస్ట్రిక్టుకలెక్టరుగ మార్చబడిరి.

మహమ్మదు ఉజియద్దీనుగారు గుంటకల గ్రయిను రిసెప్షను ఆఫీసరు హైదరాబాదులో మెట్టపైకులుకొనే ఉద్యోగినను, అక్కడున్న మహమ్మదు గౌజుగారు గుంటకలకు మార్చబడిరి.

మదరాసు కలెక్టరు మార్పు

మదరాసుజిల్లా కలెక్టరు టి. భాస్కరరావునాయుడుగారు ఐ. సి. ఎస్. యీ నెల రెండోవారం నుండి ఒకనెల సెలవుపై కొనెదరు. వీరిస్థానే జస్టులేకు ఐ. సి. ఎస్. గారు పనిచేయుదురు.

మదరాసు గవర్నరుగారు

మదరాసు గవర్నరు సర్ ఆర్థర్ హోప్‌గారు నిన్న రాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, ఆగస్టు 2:—

రాయలసీమ క్షామనివారణ నిధికిగాను ఆంధ్రపత్రిక కార్యాలయానికి అంపబడిన విరాళాల మొత్తములున్ను, విరాళాలు పంపిన దాతలపేర్లున్ను అనుదినము మాపత్రికలో ప్రకటించుటకు నిశ్చయించినాము. నేటివరకు నేరుగా మాకందజేయబడిన విరాళముల వివరము:-ధీమవరం తాలూకా వసూళ్లు శ్రీ డి. రామరాజు గారిద్వారా రు 750-0-0
గుంటూరుజిల్లా మాచర్లనుండి
శ్రీ రాజుగారు 1-0-0

మొత్తం రు 751-0-0

జిల్లాలవారిగా వసూలైన విరాళాల వివరాలు

ఆలమూరు, జూలై 31:—

రాయలసీమ క్షామనివారణనిధికి ఆయా జిల్లాలలో వసూలైన మొత్తముల వివరాలను ప్రకటనార్థమై కోశాధికారి శ్రీ నరసింహదేవరసత్యనారాయణగారు పంపినారు.

మదరాసుపట్టణం :

చెన్నపురి ఆంధ్రమహాసభ 116 రు. సర్ అల్లాడి కృష్ణస్వామయ్య 250 రు. కె. శ్రీనివాసన్ 250 రు. సర్ యం. వెంకటసుబ్బారావు 200 రు. పచ్చాపాన్ కాలేజి విద్యార్థులు 175 రు. డాక్టరు కె. యన్. కేసరి 116 రు. పసుపులేటి కన్నాంబ 150 రు. కె. అప్పారావు (మద్రాస్ కార్పొరేషన్ యూనైటెడ్ లేబర్ యూనియను) 100 రు. జస్టిస్ బి. సోమయ్య 100 రు. ఊటకూరి నారాయణశెట్టి 51 రు. బి. టి. ఫ్రాంసిస్ 25 రు. కె. వెంకటస్వామినాయుడు 25 రు. నుల్లనగొండా 25 రు. వేదాంతం సుబ్రహ్మణ్యం 15 రు. పరశురామ జటానందు 11 రు. పి. మునికన్నయ్య 11 రు. డాక్టరు బి. వి. నారాయణస్వామినాయుడు 10 రు. ఆర్. వెంకటసుబ్బారావు 10 రు. గద్దె గంగయ్యనాయుడు 10 రు. భాగవతుల లక్ష్మీనారాయణ 10 రు. శ్రీమతి రుక్మిణి లక్ష్మీపతి 10 రు. జి. యం. రావు 10 రు. సుంకర సూర్యనారాయణ 10 రు. మనవాళ్ల చౌదరి 55 రు. వి. వెంకటశేషయ్య వసూలు చేసినవి 222 రు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ 35 రు. నేతి సుబ్రహ్మణ్యం వసూలుచేసినవి 32-8-0రు. లా కాలేజి విద్యార్థులు 28 రు. లయోలా కాలేజివిద్యార్థులు 15రు. స్కూల్ ఆఫ్ యిండియన్ మెడిషిన్ 14 రు. టెక్నికల్ కాలేజివిద్యార్థులు 10 రు. అజానిమస్ 1 రు. ఫ్రాంచైజ్ సేలంవల్ల 20 రు. ఖద్దరు కేంద్ర వసూళ్లు 93-9-3 రు. యన్. ఆర్. రామనాథ అయ్యర్—ప్రొప్రయిటర్ రామకృష్ణాలంచిహోమ్ 50 రు. లేడీ వెంకటసుబ్బారావు 100 రు. రాజా మురళీ కృష్ణరావు మరియు రాణీ రాజ్యలక్ష్మి 100 రు. మొత్తము 2486-1-3 లు.

(ఇతరజిల్లాల వివరాలు రేపు ప్రకటింపబడును.)

టెండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ఈ రైల్వే నార్తువెస్టు లైనుమీద యర్రగుంట్ల (మినహా) నుండి రాయదూరు (చేరి) వరకు బ్రాడ్‌గేజి పాడుగున మెయిన్ టెనెన్సుపనులకు, చీఫ్ ఇంజనీరుగారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

(2) మద్రాసు, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ ఇంజనీరు ఆఫీసునందు ఫారం ఒక్కంటికి రూ. 10/- లు చెల్లించి తీసుకొని సదరు నిర్ణీతఫారములోనే టెండర్లు పంపుకోవలెను. కవరుపైన "సత్తి సబ్‌డివిజను మెయిన్ టెనెన్సు కాంట్రాక్టుకు టెండరు" అని వ్రాసి 15-9-48 తేదీ మధ్యాహ్నం 12 గంటలలోగా యీ ఆఫీసునకు చేరునట్లు పంపుకోవలెను. నిర్ణీతఫారములో లేని యే టెండరుగాని విచారింపబడదు.

3. ఈ టెండరు ఒక సంవత్సరమువరకు మాత్రమే చెల్లును. టెండరుచేయబడిన కేట్లకు పైన ఛార్జీ చేయుటకు అనుమతి యివ్వబడును.

లోటస్

చిరకాలపు గనోరియాను గూడ మూపుమాపుటలో అద్వితీయమైనది

ఇండియాలో అంతటను సుప్రసిద్ధవైద్యులచే వాడబడి, యోగ్యతాపత్రములు బడసినది. ఆహారనిర్బంధన లేమియు లేవు. వెల ఒక్క బుడ్డి రు. 5 పోస్టేజి వేరు. 5 (2-79)

PADAM CHEMICAL WORKS,
44, Gandhi Square, Lahore.

"లివరెక్స్"
పిల్లల కడుపులో పిల్లవ్యాధికి

చిత్తూరు పాఠకులకు మనవి

చిత్తూరు, మరియు పరిసర గ్రామాలలో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతీపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ బి. తిరుమలశాస్త్రిగారి స్థానే శ్రీ కె. జి. నరసింగరావు, చింతామణి న్యూస్ ఏజన్సీ వారిని మా న్యూస్ వెండరుగా 1-8-43 నుండి నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

ఆస్పత్రులు, డిస్పెన్సరీలు, డాక్టర్లు, లేబొరేటరీలకు!

యుద్ధం వున్నా లేకపోయినా!! మీకు కావలసిన వాటిని సప్లయిచేస్తాము!!!

మా బి. పి. డ్రగ్గులు, మందులు, పేటెంటులు వగైరాల, తగ్గింపు ధరల పట్టీకి, మా సర్జికల్, ఆస్పత్రి, మెడికల్, లేబరేటరీ, పరికరాల పూర్తి క్యాటలాగుకు, వ్రాసుకొనుడు.

BOMBAY SURGICO MEDICAL AGENCY,
P. O. Box 61, BARODA.

తక్కువ ధరకు నాణ్యమైన సరకులను తయారుచేయు ముఖ్యమైన కంపెనీ. జాబులు యింగ్లీషులోనే వ్రాయవలెను.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్స్, రాజమండ్రి.

ప్రకటన

ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే ముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కవిమానమును కూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది.

ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్, నార్త్ లీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురశువాకం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిన్యూచేయబడి చందాచేయబడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము (30-6-43) రు. 27,57,336
రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- లనుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

మీ బిడ్డకు లివర్, స్ప్లీన్ (బల్ల) వ్యాధి యున్నచో

తడిక, వైద్యశాస్త్రపు మందులు నిరుపయోగమగు లివర్, స్ప్లీను వ్యాధిని యిమ్రువముగ నివారణకు లేగల్గినటువంటి ఒక అద్భుతచికిత్స, అమ్మి వెంకటరమణయ్యగారివే కనిపెట్టబడిన, లూబొవధరాజుము గతి36 సంవత్సరములలో, శేలలోంది వ్యాధిగ్రస్త శిశువులను రక్షించి, భారతదేశ మందంతటనున్న ప్రసిద్ధ వైద్యులచే మెచ్చి గొని యాడబడినది.

జమిందారీ

లివర్ క్యూర్ వాడుడు

అన్ని చోట్ల అమ్మబడును.

జమిందార్ వెంకటరమణయ్య & సన్స్
మైలాపూరు, మద్రాసు.

సబ్ ఆఫీసు: కంబకోణం. బ్రాంచీలు:- కలకత్తా, లాంబాయి, బెంగుళూరు, నెల్లుచినాపల్లి, లోష, విజయనగరం

కర్నూలుజిల్లా బియ్యం కోటా హెచ్చించవలెను

—(*)—

అడ్వైజరువద్దకు రాయబారం

ఇతరజిల్లాలలో ఆహారపరిస్థితులు

(మా విలేకరుల వద్దనుండి)

కర్నూలుపట్టణ ప్రజలు గత సోమవారం శ్రీ కొత్త అచ్చయ్యశెట్టిగారి అధ్యక్షతను సమావేశమై కర్నూలు పట్టణమున ఆహారవస్తువులకు ఏర్పడినటువంటి క్లిష్టపరిస్థితినిగూర్చి దీర్ఘముగా ఆలోచించిరి. మునిసిపల్ చేర్మన్ రావుబహదూరు జూటూరు రామయ్యశ్రేష్ఠి, ఉప్పలి పెద్ద వాగప్పగార్లు మాట్లాడిరి. కర్నూలుజిల్లా కంటే జనసంఖ్యలోను, విస్తీర్ణములోను తక్కువగానున్న అనంతపురంజిల్లాకు ప్రభుత్వమువారు సుమారు 2000 టన్నుల బియ్యమును నెలకు యిచ్చుచు, కర్నూలుజిల్లాకు మాత్రము 600 టన్నులు యిచ్చినందులకు వగచుచు కర్నూలుజిల్లాకు అనంతపురం జిల్లామాదిరైనను కోటా నిర్ణయించవలెనను తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

వర్తకుల సభ

కర్నూలుపట్టణములో మరాఠీ వర్తకులు మొన్న సోమవారం పేరాల మద్దులేటయ్యగారి అధ్యక్షతను సమావేశమై పట్టణముజిల్లాలో ఆహారవస్తువులకు ఏర్పడిన కొరతను తీర్చుటకు ప్రభుత్వమువారు అనంతపురం జిల్లాకు నిర్ణయింపబడిన 2000 టన్నుల కోటాను, కర్నూలు జిల్లాకుకూడా యివ్వవలసినదని కోరుచు తీర్మానించిరి.

మరాఠీవర్తకులను శ్రీ పేరాల కొండయ్య, కసిరెడ్డి వెంకటరెడ్డిగార్లు నిన్నటిదినం జిల్లాకలెక్టరుగారిని దర్శించి ఆహారవస్తువులకు ప్రజలు పడుచున్న కష్టములను తెలుపుకొని యింకా యెక్కువధాన్యమును కర్నూలుకు తెప్పించవలసినదనియు, బజారులోనున్న పోలీసుబందోబస్తును యెక్కువ చేయవలసినదనియు కోరిరి. ఈ ఆఖరుకోరికను నెరవేర్చుటకు అంగీకరించి మిగత విషయముల గూర్చి ఆలోచనచేయబడునని కలెక్టరుగారు బదులుచెప్పిరి.

అడ్వైజరువద్దకు రాయబారము

కర్నూలుజిల్లాకు గ్రెయిన్ పర్చేసింగు ఆఫీసరుగారు చేసిన కోటాను యెక్కువ చేయించుటకును, మదరాసు గవర్నరుసలహాదారుడగు హుడ్ గారిని బళ్లారిలో కలుసుకొని స్వయముగా ప్రజలకష్టమును తెలుపుకొనుటకును కర్నూలుజిల్లాబోర్డు ప్రసిడెంటును, హోల్సేలర్లకో-ఆపరేటివు స్టోర్సు అధ్యక్షుడైన రావుబహదూరు టి. పి. శేషారెడ్డి, కర్నూలు మున్సిపల్ చేర్మన్ రావు బహదూరు జూటూరు రామయ్య, డాక్టరు యం. జి. స్యామ్యుయల్ యం. యల్. ఏ. కర్నూలుమున్సిపల్ వైస్‌చేర్మను మహమ్మద్ ఇస్మేల్ గార్లు రేపటిదినం బళ్లారికి ప్రయాణము కానున్నారు.

కర్నూలువర్తకుల తరపున శ్రీ పేరాల కొండయ్య, శ్రీ కసిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీ పాండుకంగారావు, శ్రీ హుజ్‌రాజు పరమానంద్ బ్యాంకరుగారు కూడ రేపటిదినం బళ్లారికి ప్రయాణమై శ్రీ హుడ్ గారితో తమకష్టములను తెలుపుకొనునున్నారు.

కోయిలకుంట్లలో ఖాది ఉత్పత్తికి స్వస్తి

ప్రభుత్వపు కంట్రోలు ఉత్తరువు ఫలితం

కర్నూలు, జూలై 30:— ఇండియాప్రభుత్వమువారు ప్రత్తిధర నిర్ణయించి దానితోపాటు బట్టలధరకూడ నిర్ణయించుచు ఉత్తరువులు చేసియున్నందునను, యీ ఉత్తరువు చేతితో నడకబడిన బట్టలకు కూడ వర్తించునని తెలియుచున్నందున్ల కర్నూలుజిల్లాలో ఖద్దరుబట్టల ఉత్పత్తిగా పేరుపొందిన కోయిలకుంట్ల తాలూకాలో పరిస్థితులు తారుమారైనవి. తాడిపత్రియూలు ఖాదిపరిశ్రమవారు యీ తాలూకాలో తమ వ్యాపారము నిలిపివేసిరి. ప్రభుత్వధరలకే నుడ్డులు విక్రయించవలెనన్న కూలీలకు తక్కువజీతాలియిచ్చినచో వారు పనికి రారని తెలియుటచే వీరు ఉత్పత్తినే నిలిపివేసిరి.

శుద్ధఖాది బందరువారును, మరి యితర ఖద్దరు ఉత్పత్తిదారులును తమ తమవ్యాపారములను నిలుపుదల చేసుకొన్నందువల్ల యింతవరకు యీ వృత్తిలోనున్న సుమారు 10,000 జనము ఆగష్టునెలనుండి సంపాదన లేనివారగుచున్నారు. యింతకుపూర్వము ఖాదీపనులు కోయిలకుంట్లసమీపములో ప్రారంభించినపుడు ఖద్దరుపరిశ్రమలో నేకూలీలు నున్నందువల్ల వారుఫామిలీపనులకు పోలేదు. యిప్పుడు ఖద్దరుపరిశ్రమకు ప్రభుత్వమువారి ఉత్తరువు ఒక దెబ్బగా వచ్చినందున ఖాదీనివారణపనులు యిచ్చుట తక్షణం ప్రారంభింపవలసి యున్నది.

ప్రభుత్వమువారి ఉత్తరవు ఖద్దరుకుకూడ వర్తించునా అని అఖిలభారత చరఖాసంఘము ఆంధ్రశాఖవారిని ప్రశ్నించగా యింతవరకు వారికి యేలాటి ఉత్తరువులు రాలేదనియు, కేంద్రశాఖనుండి ఉత్తరువులకు యెదురుచూచుచున్నామనిరి. (స్వ. వి.)

సంతమావులూరు ప్రమాదం—అనధికారుల నివేదిక

నరసారావుపేట, జూలై 31:— కడచిన ఆదివారమున స్థానిక ఆంధ్ర, హిందూపత్రికల విలేఖరులున్నూ, పురపాలక సంఘ అధ్యక్షులును, ముస్లింలీగు అధ్యక్షులును, కొందరు న్యాయవాదులును, మరి కొందరు వుద్యోగేతర ప్రముఖులును, తాసిల్దారు, డెప్యూటీకలక్టరు, మొదలగు వుద్యోగస్థులున్ను కలసి గడచిన ఆదివారమున యీ నెల 5 వ తేదీన శావల్యాపురం సంతమాగులూరు స్టేషనుల మధ్య జరిగిన రైలుప్రమాద స్థలమును జూచివచ్చిరి. కొద్ది దినములలో అధికారులతరులందరును కలసి ఒక నివేదికను తయారుజేసి ప్రచురించెదరని తెలియుచున్నది. (స్వ. వి.)

హోసపేట చెరుకుఉత్పత్తిదారుల కోరిక

హోసపేట, జూలై 30: గత సంవత్సరము సర్కారువారు హోసపేటకు చుట్టుప్రక్కల 5 మైళ్ళలో పలవుండువారు చెఱుకును బెల్లముగా తయారుచేయక చక్కెరఫ్యాక్టరీవారికే యివ్వవలయునని ఉత్తరువు చేసియుండుటచే రైతులకు చాలా ఇబ్బంది ఏర్పడియుండెను. ఈ తూరియును అట్టి ఉత్తరువు రైతులపై అమలుజరుపకుండుటకు గాను స్థానికవర్తకులును మోతుబరి రైతులును మొన్నటి దినము తాలూకా ఆఫీసునందున స్థానిక సబ్ కలెక్టరుగారగు శ్రీ పి. విశ్వనాథ అయ్యర్ గారి అధ్యక్షతక్రింద ఒక మీటింగుజరిపి చక్కెర ఫ్యాక్టరీవారు చెఱుకుపుండు కాలమునందున అనగా డిశంబరు మాసమునుండి ఏప్రిల్ మాసమువరకు 50 వేల టన్నుల కన్న హెచ్చుగా చెఱుకును చక్కెరగా మార్చరనియును, ఆ కారణమువల చక్కెర ఫ్యాక్టరీవారికి కావలసియుండు 50 వేల టన్నుల చెఱుకును రైతులు తమ తమ పొలముల దామాషామేరకు, ఎకరమునకు 10 టన్నులవంతున యిచ్చులాగున ఏర్పాటుచేసి తక్కిన చెఱుకును బెల్లముగా తయారుచేసికొనుటకు అనుమతిని అనుగ్రహించవలయునని ప్రార్థించిరి.

ధర్మవరంలో పంటలకు నష్టం

ధర్మవరం, జూలై 30:— మే నెలలో ఈ చెఱువునకు కొంత నీరు వచ్చి యుండెను. అది చూచి ఈ చెఱువు క్రింద కొంతభాగము ధూమములో రాగి నాటియుండిరి. పైరుకూడ చాల బాగుగ నెదిగియున్నది. కాని చెఱువులో నీరు 10 దినముల క్రిందనే అయిపోయినందునను కొంచెమైనను వానపడనందునను పైరు వాడిపోవుచున్నవి. కడలిన శాస్త్రీకపు పైర్లుకూడ నీరులేక యిట్లే యెండిపోయెను.

హిందూపురంలో స్టాండర్డు గుడ్డ విక్రయం

హిందూపురం, జూలై 30:— హిందూపురమున ప్రస్తుతము స్టాండర్డు గుడ్డ స్థానికవర్తకులచే 2 చోట్ల విక్రయింపబడుచున్నది. ఇందులో మర్చింగుమాత్రము కరదు. తక్కినదోషములు, చీరలు మొదలైనవి త్వరలో రానున్నవని తెలుస్తున్నది. గజము 1 కి 5, 6, 10 అణాల ప్రకారము ఇస్తున్నారు. (స్వ. వి.)

తూ. గో. జిల్లాలోని కాందిశీకులు

నానాటికి వారి దుస్థితి అధికమగుచున్నది

కాకినాడ, జూలై 31:— 5-7-43 ఆంధ్రపత్రికలో బర్మా కాందిశీకుల కడగండ్లనుగురించి వివరింపబడెను. దరిమిలాను వారిస్థితి యింకను హీనమయ్యెను.

లక్ష్మీ రెఫ్యూజీ హోమము

ది 11-7-43 తేదీని లక్ష్మీ రెఫ్యూజీహోము మూయబడెను. అందులో నుండిన కాందిశీకులు నిరాధారులై తిన తిండి లేక, కట్టబట్టలేక, తల దాచుకొనుట కాశ్రయము లేక చెట్లక్రింద అల్లాడుచున్నారు. వీరిస్థితి గమనించేవారు లేరు. కాందిశీకుల సహాయసంఘమువారు స్థానికోద్యోగులతో యెంత విన్నవించుకొన్నా అరణ్యరోదనమైంది.

అలవెన్సులు

అలవెన్సుల విషయము మరీ అధ్వాన్నముగా నున్నది. నూటికి 98 దరఖాస్తులు త్రిప్పివేయబడుచున్నవి. మిగిలినవి కూడ విచారణల పేరుతో మూడుమాసములు త్రిప్పి త్రిప్పి మొదట నిర్ణయించిన అలవెన్సులలో సగానికి సగము కోతతోని మంజూరుచేయుచున్నారు. కేంద్రప్రభుత్వమువారు చూపే ఆదరణ, సానుభూతికి కాందిశీకులు కృతజ్ఞులు. కాని వారి ఉత్తరువులను యిక్కడ అధికారులు సరిగ అమలుజరపనందుకు విచారించుచున్నారు. ఆఖరుకు అసిస్టెంటు రెఫ్యూజీ ఆఫీసరు కాందిశీకుల సహాయసంఘమువారికిచ్చే వాగ్దానాలుకూడ స్థానికోద్యోగులు గమనించుటలేదు. అందువలన కాందిశీకులు నిస్పృహకెందుచున్నారు. ఆంధ్రమహాసభవారి విషయమై శ్రద్ధవహించి పని చేయాలని ఇచ్చటి వారి అభిప్రాయమైయున్నది. (స్వ. వి.)

కర్నూలుజిల్లాలో కలరావ్యాధి

కర్నూలు, జూలై 31:— గత వారములో కర్నూలు కంభం తాలూకాలలో మాత్రము కలరా ప్రబలియున్నట్లు తెలుపబడినప్పటికిన్ని యిప్పుడు డోను శిరువెళ్లతాలుకాలకు ఈవ్యాధి యీవారము లో ప్రాకినది. కర్నూలుతాలూకాకు చెందిన యనగండ్ల, గూడ్రేవుల, పోలకల్లు, పర్లా, ఉలిందకొండగ్రామములలో 44 మందికి వ్యాధిసోకి 34 గురు గత 24 తే. నాటికి చనిపోయియున్నారు. పోలకల్లులో మాత్రము యీవారములోనే 35 గురికి వ్యాధిసోకి 21 గురు చనిపోవుటయు, యినగండ్లలో 2 కి సోకి 6 గురు చనిపోవుటయు తటస్థించినది. ఈజిల్లాలో మొత్తము 97 గురికి వ్యాధిసోకి 50 మంది యీవారములో చనిపోయియున్నారు ఆరోగ్యశాఖవారు కొద్దిమంది సానిటరీ యిన్‌స్పెక్టర్లను కలరాడ్యూటీకి వేసియున్నారు. వీరిలో కొందరు నెలవుపై వెళ్లుచున్నారు. కర్నూలుపట్టణములోకూడ టీకాలు వేయుట ప్రారంభమైనది (స్వ. వి.)

హిందూపురముతాలూకా గ్రామోద్యోగీయుల సంఘం

హిందూపురము, జూలయి 31:— నిన్నటిరోజు హిందూపురముతాలూకా గ్రామోద్యోగీయుల మహాసభ జరిగెను. సభకు తాలూకా వ్యవసాయశాఖ డెమాన్స్ట్రేటరుగారగు శ్రీ కె. వి. శేషగిరిరావుగారు అధ్యక్షత వహించియుండిరి. అధ్యక్షులుగ శ్రీ టి. ధాయప్పగారు కార్యదర్శి, కోశాధికారిగ శ్రీ యస్. వెంకటగిరియప్పగారు ఎన్నుకోబడిరి.

శ్రీ॥ శ్రీ॥ యన్. సోమసుందరశాస్త్రిగారు

ఆత్మకూరు, జూలయి 27:— పూర్ణారోగ్యముతో నున్న శ్రీశాస్త్రిగారు నిన్న ఉదయం పదిగంటలకు స్నేహితుల మధ్య వార్తాపత్రికను చదువుచు అకస్మాత్తుగ శరీరము చాలించిరి. గతించునప్పటికి వీరి వయస్సు 49 సంవత్సరములు. ఆత్మకూరు ఉన్నత పాఠశాలయందు 23 వత్సరముల నుండి వీరు ఉపాధ్యాయవృత్తిలో నుండిరి. (ఒ. వి.)

నాగసముద్రం ధాన్యం దోపిడికేసు

ధర్మవరం, జూలై 30 — దాదాపు నెలక్రిందట ఈతాలూకా నాగసముద్రగ్రామ సమీపమున జరిగిన బియ్యము బస్తాల దోపిడి సందర్భమున తేబడి కేసులో నిన్న తాలూకా మేజస్ట్రేట 7 మందిపై ఛార్జి పెట్టిరి. ఈ విషయమై ప్రతివాదము వినుటకై 8-8-43 వ తేదీకి కేసు వాయిదావేయబడినది. (స్వ. వి.)

శ్రీ జి. రామిరెడ్డిగారి విడుదల

నంద్యాల, జూలై 29:— ఇంతకుపూర్వము కర్నూలుజిల్లా రైతుసంఘమునకు అధ్యక్షులుగా నుండిన శ్రీయుత జి. రామిరెడ్డిగారిని బెల్లూరు జైలునందు ఇండియారక్షణ చట్టముక్రింద జైలుకు పంపియుండి, ప్రస్తుతమున వారి ఆరోగ్యము సరిగా లేనందున ప్రభుత్వమువారు విడుదల గావించిరి. (స్వ. వి.)

ఆంధ్రదేశ వార్తలు

గుంటూరు

జూలై 31:—నిన్న సాయంకాలముకాకా నీగ్రామములో అభ్యాగతి సంఘమువారు, నెల్లూరుకు అడిషనల్ మునసబ్‌గా నియమించబడిన శ్రీయుత కే. రామయ్యచౌదరి బి. ఏ. బి. యల్. గారికి గొప్పవీడ్కోలు సంగతి. (స్వ. వి.)

మోసపేట

జూలై 30:-మొన్న జరిగిన ఈ తాలూకా కల్లుఅంగళ్ల పాటలలో పోటీలు విపరీతముగా పెరిగిపోయినవి. ఒక్క హోసపేట అంగడియే సెలకు 12 నూర్ల రూపాయలవరకును, చిత్తవాడిగి అంగడి సెలకు 7 నూర్ల రూపాయలనుండి 21 నూర్ల రూపాయలవరకును పోటీపై పెరిగిపోయినవి. (స్వ. వి.)

నరసారావుపేట

జూలై 31:—రైలువే స్టేషనుమాష్టరు శ్రీ మేకా వీరాస్వామి నాయుడుగారు యీ పట్టణమునుండి నంద్యాలకు బదిలీగా బడిన సందర్భమున స్థానికవర్తకులు గడచిన ఆదివారమున గొప్ప తేనీటి విందొసగిరి ఈ సమావేశమునకు స్థానిక పురపాలక సంఘ అధ్యక్షులగు శ్రీ వాగసరపు కృష్ణమూర్తిగారు అగ్రాసనాధిపత్యము వహించిరి. (స్వ. వి.)

విజయనగరం

జూలై 30:-జిల్లాబోర్డు ఉన్నత, మాధ్యమికపాఠశాలలలో సంవత్సరమునకు స్కూలు ఫీజు 8 వాయిదాలు విద్యార్థులు చెల్లించుచుండిరి. కాని ఈ సంవత్సరం 9 వాయిదాలు కట్టవలసినదిగా విద్యార్థులు కోరబడుటచే, విశాఖజిల్లా విద్యార్థి ఫెడరేషను ఆధ్వర్యమైజరు శ్రీ టి. వెంకటేశ్వర్లు తమ అసమ్మతి తీర్మానము చెన్నరాజధాని విద్యాశాఖ డైరక్టరుగారికి పంపెను. (స్వ. వి.)

రాజమహేంద్రవరము

జూలై 30:—శ్రీ చేమకూరి భావ్యకార్లరావుగారిచే లిఖింపబడిన రావుసాహేబు యక్కా అప్పలస్వామిరెడ్డిగారి-మునిసిపల్ చైర్‌మన్ ఛాయాపటమును జూలయి 29 వ తేదీ సాయంకాలము మ్యూజియమువాలలో, లోకల్‌బోర్డులు మునిసిపల్ కౌన్సిలు ఇన్‌స్పెక్టరుగారగు శ్రీ కె. రామమీనన్ గారు బహిర్గతము గావించిరి.

ఈ సభకు జిల్లాకలక్టరుగారగు రావుసాహేబు యస్. రాఘవేంద్రరావుగారు అధ్యక్షత వహించిరి. (స్వ. వి.)

బెజవాడ

జూలై 30:—నిన్న సాయంత్రం శ్రీరాములవారి ఆలయమునందు ఈపట్టణమునందలి హిందూ సనాతన ధర్మాభిమానుల సభ శ్రీ పోలేపెద్ది లక్ష్మీనారాయణశాస్త్రి, అడ్వకేటుగారి అధ్యక్షతను జరిగెను. ప్రస్తుతం కేంద్రశాసనసభ విచారణలోనున్న హిందూ ధర్మశాస్త్రమునందలి మార్పులు, హిందూ మతమునకు హానికరమగునన్నవని యును, సనాతనధర్మపరులకు మనస్తాపము కలిగించునన్నవనియు, వారసత్వము, వివాహమున్నగు విషయములలో సర్కారువారి రెట్టింపుకోర్కెమును కలిగించుకొనవారదనియు, బిల్లులనుపసంహరించుకొని వాని విచారణనిమిత్తమేర్పడిన ఉపసంఘమును వెంటనే రద్దుపరచవలెననియు కోరుచు తీర్మానములు చేయబడినవి. (స్వ. వి.)

నంద్యాల

జూలై 29:—కర్నూలుజిల్లా హిందీ ప్రేమీమండలియొక్క సమావేశము శ్రీయుత రేవమారు రామారావుగారి అధ్యక్షతన యిచట జరుపబడి యీ దినవారు కార్యవర్గముగా యీ సంవత్సరమునకు ఎన్నుకొనబడిరి.

శ్రీయుత రేవమారు రామారావుగారు (అధ్యక్షులు), శ్రీయుత రాజా పెద్ద సుబ్రాయుడుగారు (ఉపాధ్యక్షులు), శ్రీయుత ఏ. శ్రీనివాసాచారిగారు (కార్యదర్శి), శ్రీయుతులు ఎం. సుబ్రహ్మణ్యగుప్త, కే. నరసింగరావు, డాక్టరు కైప సుబ్రహ్మణ్యశర్మ, కే. చెంచిరెడ్డి, డాక్టరు బి. సుఖదేవం, జి. పుల్లయ్యగార్లు (సభ్యులు)

యిచటి మునిసిపల్ ముస్లిం మిడిల్ స్కూలునందు 4 వ భారం రాష్ట్రవిద్యాశాఖాధికారిగారి అనుమతి ననుసరించి ప్రారంభింపబడినది.

యిచటి రైల్వేస్టేషనునందు చాలాకాలమునుండియును స్టేషనుమాష్టరుగానున్న జనాబ్ సి. యం. అబ్దుల్ వాహాబ్‌సాహేబుగారు సర్వీసు పూర్తియై వుద్యోగమునుండి విరమించుకొనుచుండు సందర్భమున స్థానికవ్యాపారులును, హుండీ కాంట్రాక్టరు ఒక ఆల్పాహారవిందొసగిరి.

స్థానికబర్డ్ అండ్ లిటిక్ యూనియనువారిచే వార్షికసమావేశము జరుపబడి శ్రీ రెవరెండు టి. పి. రంజీగారిని అధ్యక్షునిగను, శ్రీయుత జి. ఏ. సి. కాన్‌స్టాంటైన్ గారిని కార్యదర్శిగను ఈ సంవత్సరమునకు యెన్నుకొనిరి. (స్వ. వి.)

సవరణ

భారత్ బ్యాంక్, లిమిటెడ్.

ఆంధ్రపత్రిక 1-8-43 తేదీ 1-వ పుటలోని పై ప్రకటనయందు డిస్ట్రిక్టు మేనేజరు G. S. Trasy అని చదువుకొనవలెను.

నోటీసు

కాకినాడ సబార్డినేటు జడ్జికోర్టులో
S. C. 7 of 40 E. A. 326/43
పిటీషనరు—వేనున అమ్మాయమ్మ
రెస్పాండెంటు—వీరక చింతాలమ్మ.

ఈ దావా డిక్రీ పూరా పరిష్కారము రిఫార్డు చేయుండనని పిటిషనరు కోరినందున, రెస్పాండెంటుకుగల ఆక్షేపణలు ది 14-8-43 వ పనిగల 11 గంటలకు కోర్టులో తెలియపర్చుకోవలెను. తేదీయవలె కోర్టువారు విచారించి తీర్పునిందురు.

కాకినాడ 31-7-43 | ముదుంబ లక్ష్మణాచార్యులు పిటీషనరు అడ్వొకేటు

వేలం నోటీసు

ఏలూరుతాలూకా ద్వారకా తిరుమల దేవస్థానం తాలూకు సుద్ద, జేగురు, తంగేడి చెక్క వగయిరా మామిడితోటలోని కాయల ఫలసాయమున్నూ, శ్రీ వెంకటాచలస్వామివారికి యాత్రీకులవలన గాబడు కొప్పుకత్తిరింపు వెండ్రుకలున్నూ, 1-7-1943 లగాయతు 30-6-1944 ఆఖరువరకు తపరలు చేసుకొనే పద్ధతిని ద్వారకా తిరుమల వెంకటాచలస్వామివారి ఆఫీసువద్ద ది 12-8-43 సం॥రం తేదీని పగలు 10 గం. లగాయతు బహిరంగముగా వేలంపాటలు జరుగబడును. కావలసిన పాటదార్లు పాటమరతులు దేవస్థానం ఆఫీసునుంచి తెలుసుకొనవచ్చును.

'ధర్మకర్త' శ్రీ రాజా సురానేని పార్థసారథిరావు బహద్దూర్ జమీందారుగారు, బి. ఏ; ఎం. కాశేశ్వరరావు, హెచ్. సి.

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు. 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

తిరుపతి చందాదారులకు

తిరుపతిలో 2-8-43 నుండి శ్రీ కె. శ్రీనివాసన్ గారి స్థానే శ్రీయస్. నారాయణస్వామిగారిని వారి స్వంతబాధ్యతపై ఆంధ్రదిన, వార, భారతిపత్రికలను విక్రయించుటకు మా న్యూస్ వెండరుగ నియమించడమైనది. మేనేజరు, ఆంధ్రపత్రిక.

పోగొట్టుకొన్నాను

బెళగుప్పా రాచర్ల చన్నమల్లప్ప గారు 1948 సం॥ జూలై 15-వ తేదీన రామాపురం కవుకుంట్లా (రాయదుర్గం తాలూకా) దగ్గర 1943 సం॥ డైరీ పోగొట్టుకొన్నారు. దొరకినవారు వారి కందజేసిన రూ. 5/- బహుమతి ఇవ్వబడును.

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.,
మచిలీపట్టణము

ధరలు హెచ్చుటవలన వ్యవసాయదారుల చేతులలో పైకమిప్పుడు పుష్కలముగా అడుచున్నది. ఈ డబ్బును పొదుపు చేయుటకును లాభసాటియైన పెట్టుబడులందు వినియోగించుటకును జీవిత భీమా పట్టాలకంటె అనుకూలమైన సాధనములు లేవు. అతిసులభముగా ఇప్పుడు చేకూరుచున్న సొమ్మును మరుముందు మీకు అత్యవసరమైన రోజులలో అధిక ప్రయోజనముతో పొందవచ్చును. ఇట్టి పెట్టుబడిపద్ధతులకు, రేట్ల వివరాలకు మాకు వెంటనే వ్రాయండి.

మాఆస్తులు 46 లక్షలు దాటినవి.

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.,
ప్రధాన కార్యాలయము: మచిలీపట్నం.
బ్రాంచీలు:—తంబు చెట్టివీధి, మద్రాసు-ఎర్నాకులం, అనంతపూర్, బర్హంపూర్ (గంజాం), నాగపూర్, కలకత్తా, లాహోర్ మొదలైనవి.

వేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

శ్రీయుర్వేదభూషణ, పేటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగుపదనామ వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మీమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాయండి.

ప్రసిద్ధమైన హీరా టానిక్

వ్యర్థమైపోవు మీ ప్రాయమును బలమును పెరుగుటకు ఈ ఔషధం అమూల్యమైనమూలికలచే శాస్త్రోక్తముగ తయారుచేయబడినది

దీని సేవనచేత అతి శీఘ్రముగ నరముల దౌర్బల్యము గుణమగును. అట్లు ఒక్కవారములోగ అభివృద్ధి తెలియక యుండిన యెడల ఔషధమును వాపస్ చేసి పూర్తి డబ్బు తీసికొనవచ్చును.

మూత్రములో చక్కెర యుండుట, పురుషత్వము లేక యుండుట, వీర్యహీనము, స్వప్నస్కలనము మరియు అనేకవిధములైన మూత్రకోశమునకు సంబంధమైనరోగములు, ఆయాసము, ఆకలి లేక యుండుట, కడుపునొప్పి, మలబంధమున, ఇన్‌ఫ్లుయెంజ, మరియు ఋతుసంబంధమైన కష్టము, ఇదియూ గాక మూత్రము సరిగా పోకయుండుట, ముట్టుదోషము, సరియైన కాలములలో గాక యుండుట, నడుమునొప్పి, బహిష్టు హెచ్చుతక్కువగుట, మరియు ఇతర ముట్టు సంబంధమైన కాయిలా, ప్రసవకాలములలో తొందరలు, వీటికి ఈ ఔషధముతో పూర్తి గుణము కనుపించును.

మలేరియా జ్వరము, న్యుమోనియా, టైఫాయిడ్ మరియు పేగుజ్వరములలో వచ్చు నరముల బలహీనమునకు ఇది ఉత్తమమైన ఔషధము.

ఏమియు రోగము లేక యుండెడి వారందరు సహితము ఈ ఔషధము ఒక్కొక్క సెల విడిచి సేవించినచో వీర్యము వృద్ధిజెందును.

40 మాత్రలు "హీరాటానిక్" సీసా 1-కి రు. 3-4-0
పోస్టుఖర్చు రు. 0-10-0 (మూడు బుడ్లు ఒకేసారి ఆర్డరుచేసినచో పోస్టేజీ లేదు)

గంభీర్ కెమికల్ & ఫార్మస్యూటికల్ వర్క్స్,
బెంగళూరు సిటి.

హిందూమహాసభా అధ్యక్షత

శ్రీ వి. డి. సవర్కరుగారి రాజీనామా

బొంబాయి, జూలై 31:—

అ. భా. హిందూమహాసభాధ్యక్ష పదవికి రాజీనామా నిచ్చుచు శ్రీ వి. డి. సవర్కరుగారు ఈక్రింది ప్రకటన గావించుచున్నారు: —

ఆరు సంవత్సరములనుండి అధ్యక్షుడుగా పనిచేయుటవల్ల నా ఆరోగ్యము క్షీణిస్తిని. హిందూమహాసభ నాయకులలో సమర్థులగువారు చాలామంది యున్నారు. వీరిలో నొక్కని నియోజకవర్గమువారు అధ్యక్షునిగా నెన్నుకొన తోడ్పడుటకు నేనే ముందుకు రాగలను.

ఈ సందర్భమున ఒకటి రెండు విషయములు తెలుపదగును. నేను రాజీనామా నిచ్చుట కిది మొదటిసారి కాదు కాని ఇది ఆఖరు రాజీనామా 1940 సం॥ ఆగస్టులో నేను చాలా జబ్బుపడితిని. వినను మధుర సభకు నన్ను అధ్యక్షునిగా నెన్నుకొనిరి. మరుసటి సంవత్సరము మరల నేను రాజీనామా నిచ్చితిని. భాగల్పూరు సమస్య ప్రాముఖ్యము వహించిన సమయమున పదవసారి నేను అధ్యక్షుడుగా నెన్నుకొనబడితిని. హిందువుల గౌరవమును కాపాడుటకుగాను అధ్యక్షుపదవియం దుండుట విధియని తలచితిని. తర్వాత బ్రిటిషువారు భారత దేశమునుండి వెడలిపోవలెనను కాంగ్రెసు వారి ఆందోళన ప్రారంభమయ్యెను. హిందూమహాసభ కాంగ్రెసు వారు చెప్పినట్లు నడచుకొనకపోవుటచే, తత్సభనుబలపరచుకొనవలెనని చెరవాల వెలుపలనున్న కొందరు నాయకులు కుట్రపన్ని రని గూఢాపాత తర్వాత తెలియవచ్చెను.

తమ కష్టములను తొలగించుకొనుటకు కాంగ్రెస్‌వారు హిందూసభ నుపయోగించుకొనగోరిరి. సిద్ధాంతిరూపమున నైనను పాకిస్థానును మహాసభచే నంగీకరింపజేయవలెనని వారుద్దేశించిరి. పకాలములో యీఉపద్రవమును తొలగించుటకును, ఈ కుట్రను బయటపెట్టుటకును రాజీనామా నీయకుండుట మాత్రమేగాక తిరిగి ఎన్నికకు నిలుచుటకు గూడ నేను నిశ్చయించితిని.

ఆరోగ్యము పరిగా లేకపోవుటచేత, అధ్యక్షుపదవిని విసర్జించుటకు నేననేకసార్లు ప్రయత్నించితిని పై వివరణవలన స్పష్టమగాగలదు. ఇతర కారణములవల్ల నేను రాజీనామా నిచ్చుచున్నానను ఆరోపణలకు తావులేకుండా నుండుటకుగాను యింతే చెప్పితిని. ఇకముందు సాధారణ సభ్యుడనుగా నుండి హిందూసభకు సేవచేయుచుందును.

(సం. ప్రె)

బర్మాపై విమానదాడులు

న్యూఢిల్లీ, ఆగస్టు 1:—

(బి) 25 మధ్యరకం అమెరికను బాంబర్లు జూలై 31 వ తేదీని బర్మాలో శత్రుస్థావరములకు బాంబుచేసెను.

ఐరావతిలో కలా అనుచోట సమీపమున ఒక పెద్దపడవకు 5 సూటిదెబ్బలు తగిలెను. మరొక మధ్యరకపు పడవకు యింకొన్ని పడవలకూడా దెబ్బలుతగిలెను.

భామోలోని శత్రుబారకాసులకుకూడా బాంబులు తగిలి తునలబడెను. వ్యాంగ్‌చిక్‌లిక్‌వద్ద రైలుబండ్లు రైలుమార్గాలపై దాడి సంభవించెను. అన్నివిమానాలు భద్రముగా తిరిగివచ్చెను

నిన్నటిరోజున ఆర్. ఏ. ఎఫ్. విమానాలు ఐరావతినదిమీద మిన్గ్యాన్ అనుమార్గమై స్వీట్టేమనునుబాంబుచేసెను. మ్వేబో జిల్లాపైకూడా దాడిజరిగెను. కిన్బిన్ సమీపమున శత్రుగారీల ముఖ్యమైన మరఫిరంగులు ప్రయోగింపబడెను. అరఖాన్‌లో బుతిడాంగుద్వారా శత్రువుయొక్క గుడిసెలపై దెబ్బతీయబడెను ఒక విమానం మాత్రమే తప్పిపోయెను.

650 శత్రు పడవలనాశనం

650 శత్రుపడవలకుపైగా జూలైమాసంలో మన విమానాల చర్యల మూలమున బర్మాయందు నాశనమొనర్పబడెను. వీటినిగాక యితర రవాణాలను యుద్ధసామగ్రులను మన విమానాలు విశేషముగా ధ్వంసం చేసెను.

(ఆ. ప్రె.)

ఇంగ్లాండుపై శత్రువిమానదాడి

లండను, ఆగస్టు 1:—

నిన్నరాత్రి ఇంగ్లాండుమీద జరిగిన దాడులలో ఒక శత్రువిమానం కూల్చబడెను. మూడు యింట్లు గా కోస్తాజిల్లాలపై కొద్దిగా శత్రువిమానసంచులను ముందేసెను. ఒకచోట బాంబులు పడెను. కొద్దిగా ఆస్తినష్టము మాత్రమే కలిగెను కాని ప్రాణహానిలేదు.

సంపాదక లేఖ :

ఆంధ్రజాతీయ కళాశాలకు స్వస్తియా?

ఆంధ్రపత్రికా సంపాదకులకు

అయ్యా!

ఆంధ్రదేశము జాతీయతకు, జాతీయ సంస్థలకు పేరెన్నికగన్నది. అందులో ముఖ్యముగా బృందావనపురము ముందంజవేసినది. ఆంధ్రులు ఏ యుద్యమము ఆరంభించినను ఆరంభశూరత్వము జూపుటలో వెనుదీయరను సామెత ప్రకారము, ఆంధ్రదేశములో ఏ సంస్థ ప్రారంభింపబడినను ఏ కొలది సంవత్సరములో పని జ్వి మూసివేయుట తటస్థించినది.

వార్ధా ట్రెయినింగు తరగతులు

జాతీయవిద్యానిలయముగ దక్షిణదేశమున్న బందరులోని ఆంధ్రజాతీయ కళాశాల ప్రసిద్ధికెక్కినది. దీనికొరకు శ్రీ॥ శ్రీ॥ గోపల్లి హనుమంతరావు పంతులుగారు చేసిన కృషి ప్రశంసనీయమై ఆస్థాపకుని ఆశయములు ననుసరించి ఆ కళాశాలలో చేసిన పరిశ్రమ, తివాచీ పరిశ్రమ, చిత్రలేఖన, వడ్రంగము, కాగితపరిశ్రమ, సంగీతము, సంస్కృతము, హిందీ మొదలగు విద్యలను ఇంజనీరింగువర్కు షాపులో మెకానికల్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగుకూడా నేర్పబడుచుండెను ఈ సంస్థ వార్ధావిద్యా విభాగము ననుసరించు వార్ధా సంప్రదాయమున ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చుటకు తరగతుల నెలకొల్పి రాష్ట్రములో కాంగ్రెసు మంత్రులున్నప్పుడు దేదీప్యమానముగా సాగినది. తదుపరి ఈ శిక్షణకు ప్రభుత్వమువారు రికగ్నిషన్ నివ్వకపోవడమువల్ల మూసివేయవలసిన యోగ్యత పట్టినది. జాతీయకళాశాలలో కొలము గడచినకొలదీ అన్ని రకముల విద్యలు ఒకటి తర్వాత నొకటి నిలిపివేయబడి ప్రస్తుతము తివాచీ కాము పరిశ్రమలు మాత్రమే నిల్పియున్నవి కిషోలీపరిశ్రమకూడా సాగునని ఆశపడుచుటలేదు. ఎందుకనగా రంగునూలు మున్న కొరకుట కష్టముగా యున్నది. కళాశాల మేనేజిమెంటువారు తమచే నడుపబడుచున్న వార్ధా ట్రైనింగు తరగతికి నియమింపబడియున్న ఉపాధ్యాయులకూ ఉద్యోగమునుండి తొలగిపోవలసి వస్తుందని రెండు సంవత్సరముల నోటీసును, ఈ ట్రైనింగు కెక్షన్ సు మాడల్ కెక్షన్ గాయున్న ప్రాథమికశాలలలోని ఉపాధ్యాయులకు ఒక నెల నోటీసు నిచ్చుటకు గతివారం తీర్మానించారు.

కర్మాగారము

కళాశాలవారి కర్మాగారము నడుపుటలో నష్టము వచ్చినదని దాని నిర్వహణకు బందరు మునిసిపాలిటీకి ఒప్పగింపచేసినవారు మునిసిపాలిటీ వారికి కూడా నష్టము వస్తుందని వారు మరొకరికి ఒప్పగింతచేయమో లేక కర్మాగారము నిర్వహణము తలలకొనుటో చేయాల్సివచ్చింది. దిన దినము పెరుగుచున్న మార్కెటు ఆంధ్రసైన్ టిఫికుకంపెనీవారు జాతీయకళాశాల కర్మాగార నిర్వహణము తమ కొప్పగించవలెనని కోరగా ప్రస్తుతము సుత్తదారులకు మునిసిపాలిటీ కర్మాగారమును సైంటిఫికు కంపెనీ వారు నడుపునట్లు అగ్రిమెంటు వ్రాసుకొనిరేగాని కర్మాగారము సైన్ టిఫికు కంపెనీ వారికి ఒప్పగింతచేయడము జరుగలేదు. ఇంతలోనే శక్తులు కొందరు తాము కర్మాగారము నిర్వహింతుమని దరఖాస్తులను పంపుకొనగా, మునిసిపాలిటీవారు ఫైనల్ తీర్మానమునకు రాలేదని తెలుస్తున్నది. ఏ కారణాలవల్లనైతేనేమి, కర్మాగారమువృద్ధిపొందకపోవడమే గాక మూసివేయాల్సిన స్థితి గూడా రాగలదని మా నమ్మకము. కాపువారు అన్నివిద్యలతోబాటు కర్మాగారమును గూడా మూసివేయకుండా యుండాలంటే కళాశాలవారు మునిసిపాలిటీ కర్మాగారమును సైంటిఫికు కంపెనీవారికి నిచ్చుటకు నిర్వాటుచేయడమే ప్రథమ కర్తవ్యము కర్మాగారస్థితి ఎటుల కానున్నదో తెలియదు.

మానేజిమెంటు వారి కొక సూచన

కళాశాలకు కావలసినంత స్థిరాస్తి ద్రవ్యమున్నది. అనుభవజ్ఞులను మేధావంతులను మేనేజిమెంటులో యున్నారు. వీటి అన్నింటి ఫలితముగ కళాశాల మూయడమేనాకి బందరులో నూడవ హైస్కూలు అవకాశమున్నది. మద్రాసులోని అడయారులోయున్న హైస్కూలుపద్ధతిని కొత్తరకపు శిక్షణను మాతృభాషలో నిచ్చుటకు ఒక కళాశాలను నెలకొల్పుటలో ఉన్నతి సంస్కృతపాఠశాలగనో, ఆయుర్వేదములోగాని, హోమియోపతి వైద్యమునకుగాని విద్య నేర్పుటయో చేస్తే బాగుంటుంది. కళాశాల పట్టికుసంస్థ దేశములో చందాలు వసూలుచేసి ఏర్పరచబడినది. కళాశాలవారు సాధారణచేయుటకు వీలవుతుంది అటుల చేయకుండినఎడల, కళాశాల పాలకవర్గమువారు వంశపారంపర్య హక్కులకొరకు యుండి, నితరులకు తావొసంగకూడదని యు కళాశాలను బాగుచేయుట యుద్దేశ్యము లేదనియు, ప్రజలలో దురభిప్రాయము కల్గుట తప్ప మరొకటిగాదని మేనేజిమెంటువారు తెల్సుకొన ప్రార్థింతులు.

ఒక బందరు పౌరుడు.

గుంటూరు జిల్లాలో రబ్బరుఉత్పత్తి

వ్యవసాయ పరిశోధకులతనిఖీ

గుంటూరు, జూలై 31:—

కేంద్ర వ్యవసాయ పరిశోధనశాఖకు సంబంధించిన డా॥ యస్. రామానుజంగారు గుంటూరుకు విచ్చేసి రబ్బరు మొక్కలు గుంటూరు జిల్లాలో యేప్రదేశములో పండింపవచ్చునో తనిఖీచేసి వల్లిరి. (స్వ. వి.)

నార్ల వెంకటేశ్వరరావుగారి ఏకాంక ప్రదర్శనాలు

మద్రాసు, ఆగస్టు 2:—

శ్రీనార్ల వెంకటేశ్వరరావుగారిరచించబడిన తాతకుదస్సులు, శకునపక్షి, కర్మఫలం అనే మూడు ఏకాంక నాటికలు నిన్నటి సాయంత్రం హ్యూజియం థియేటరులో పురజనుల సమక్షాన చక్కగా ప్రదర్శింపబడినవి. పర్ ముత్తా వెంకటసుబ్బరావుగారి అధ్యక్షతన సభ జరిగినది. ప్రదర్శనాలకు టిక్కెట్లు లేవు. ప్రత్యేకంగా ఆహ్వానించబడినవారుమాత్రమే హాజరైనారు.

శ్రీ హేమలత, భానుమతి, గిడుగు సీతాపతి, కొండిన్య, గోపాలరాయశర్మ, మొదలైన వారు ప్రదర్శనాల్లో పాల్గొన్నారు. ఈ ప్రదర్శనాలకు పెట్టుబడిపెట్టి ప్రాచుర్యముచేయించిన ప్రజానాటకమండలి అధ్యక్షులైన శ్రీ ఆలపాటి సూర్యనారాయణగారు వీరు నూర్నార్ల వెంకటేశ్వరరావుగారునూ సభ్యులకు వందన సమర్పణచేస్తూ ఇది తమప్రథమ ప్రయత్నమనీ, ఈ నాటికలను జనసామాన్యంలో ప్రచారం చెయ్యటానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

ఈ నాటికలలో ప్రత్యేకత అన్యాపాటలు లేక కేవలం సంభాషణలుమాత్రమే వుంటం, నాలుగైదుగురు పాత్రధారులకు అవకాశమిగివుండటం, ఒక్క సెట్టింగుతో సులభంగా ఎక్కడబడితే అక్కడ ప్రదర్శించటానికి అనువుగా వుండటం. మూడునాటికకూడా ఆధునిక సాంఘికజీవితం ప్రతిబింబింపజేసేందుకు ఉద్దేశింపబడినవి.

విడుదల-మరల అరెస్టు

నంద్యాల, జూలయి 29:—

శ్రీకాకుళం వాస్తవ్యులును ఉత్తర విశాఖపట్నంజిల్లా కాంగ్రెసు సంఘ అధ్యక్షులును శ్రీయుత గరిమెళ్ల కుమారస్వామి, జాతీ అధ్యక్షులగు శ్రీయుత తాళూరు రామకృష్ణరావు, అర్గసైజింగు కార్యదర్శియగు పూడిపెద్ది సుబ్బారావు, శ్రీయుత తాళేటి నరసింహస్వామిగార్లను, పశ్చిమగోదావరిజిల్లా చింతలపూడి వాస్తవ్యులగు నిమ్మగడ్డ రామకోటయ్యగారిని, వారు నంతరము అల్లిపురం జైలునుండి విడుదలైన వెంటనే ఇండియా రక్షణచట్టముక్రింద నిర్బంధింపబడినట్లు తేలినది. (స్వ. వి.)

తిరుత్తనితాలూకాలో వర్షాభావము

తిరుత్తని, జూలై 31:—

ఏనాడో మే నెలలో పడినవర్షము దుర్భిక్షమగా రెండు రోజులగావచ్చుచున్నదని ఇరవయి తిరుత్తనితాలూకాలో వరల మంచి వర్షము పడకపోవుటచే పల్లి, కొబ్బరి పంటలకు నష్టమగవలెనని ఎండి వాళిపమైపోవుచున్నవి. ప్రస్తుతము రైతాంగము సాగునీరు దొరకక పరిస్థితి సాధారణముగా కర్షకులకు ఆందోళనగా నున్నది. మొత్తమునకు వర్షాభావమువలన ప్రజలలో ఆందోళన భీతి హెచ్చుగా నున్నది గ్రామాధులలో ఆహారధాన్యాలు దొరుకుటవలన పజలు పలుబాధల నసభరించుచున్నారు.

వర్షాభావమువలనను సరియైనతిండి సరకులకు లేకపోవుటవలనను తిరుత్తనియందు మాత్రమే గాక, తాలూకా మొత్తమునకు పల్లెగ్రామాధులలోను కలరావ్యాధి సభరించి ప్రజలు బాధపడుచున్నారు.

శ్రీ॥ శ్రీ॥ వాసిరెడ్డి భానుప్రసాద్‌గారు

తెనాలి, జూలయి 31:—

తెనాలితాలూకా చేబ్రోలు వాస్తవ్యులును యువకులును అగు శ్రీ వాసిరెడ్డి భానుప్రసాద్‌గారు నిన్నటిరోజున తెనాలిలో ఆకాలమరణమునకు గురియైరి. వీరు యీ మధ్యనే నిషేధకరపత్రముంచుచున్న కారణముపై అరెస్టు చేయబడియుండిరి. (స్వ వి.)

పైస్రాయి ఉపన్యాసము

(1-వ పేజి తరువాయి)

పత్రికలు న్యాయముగాను, ప్రజలకు సేవచేయు శక్తికలవారుగాను వీలైనచో పత్రికారచయితృత్వయొక్క పత్వం ప్రదాయములను నిలుపుటకు నుద్దేశముతోను ప్రస్తరించినందుల కెంతయు కృతజ్ఞుడను. పత్రికలకును, పత్రికలలో నత్యంత సమర్థతతోను, తెలివితేటలతోను, కష్టపడి పనిచేయువారికి బహిరంగముగా కృతజ్ఞతదెలిపుచే నీ దేశమునుండి నల్లిపోవుచున్నాను

వావెలుప్రభువు ప్రశంస

గొప్పసేనానాయకుడుగా విఖ్యాతిగాంచిన ఫీల్డుమార్షల్ వావెలు నూతనరాజప్రతినిధిగా నియమింపబడియున్నాడు. ప్రపంచమునం దుద్భవించిన గొప్పసేనానాయకులలో వావెలుగారొకరు. కేవలము తమయన సేనాధిపతిమాత్రమే, కాదు, చాలా బుద్ధికుశలుడనియు, మంచి రాజకీయ పరిజ్ఞానము, ధైర్యము, కార్యదీక్ష, సాధుశీలవాడనియు రెండు సంవత్సరములు ఆయనతో సన్నిహితముగా కలిసి పనిచేయుటవల్ల నాకు తెలియవచ్చినది. భారతదేశమందు ఆయనకు గల ప్రేమ, భారత సమస్యలలో ఆయనకు గల శ్రద్ధ అందరికిని తెలియేయున్నవి. కష్టకాలము ముందున్నదిగనుక ఉద్యమములో మన మొదుర్కొనవలసిన సమస్యలేంత క్లిష్టమైనవో శాంతి యేర్పడునప్పుడు మనమొదుర్కొనవలసిన సమస్యలు గూడ అంత క్లిష్టముగానే యుండును. ఆ సమయమున వావెలుగారి అనుభవము, భారతదేశమునకు సమస్యలపై ఆయనకు గల విజ్ఞానము, నిష్కపటత్వము, కార్యదీక్ష మున్నగు ఉత్తమ గుణములు ఈదేశమునకు అత్యంత ప్రయోజనకారులుగా నుండునని నాకు నిశ్చయోక్తి కలదు.

భారతీయులలో విభేదములు

నాల్గు సంవత్సరములనుండి యుద్ధము జరుగుచున్నది. ఈ కాలములో మన మెన్నో ప్రయత్నములు చేసినను గమ్యస్థానము దిగ్గనరాకపోవుట సర్వదా నాకు మితిలేని విచారమును కలిగించుచున్నది. దేశమందలి విభేదములు మరిస్పర్థలు పెచ్చుపెరుగుచున్నవి. ప్రతిపార్టీవారు తమ ఆశయము సాధించుకొనవలెనను ఉద్దేశ్యములో ఈర్ష్యతో భారతదేశక్షేమమును మొదలగు నెంచకపోవుట నాకు ఆశాభంగము కలిగించుచున్నది. నేను పురియొకచోట చెప్పియుండినట్లు ఈస్పర్థలు విభేదములు బ్రిటిషు ప్రభుత్వమువారు భారతీయులకు అధికారము సంక్రమింపజేయకపోవుటవలన కలిగినవి. కావు. అధికారమును సంక్రమింపజేయ సిద్ధముగా నుండుటవల్లను కలిగినవనుకందరికిని అత్యంతసంతాపము కలిగించు విభేదము లున్నవని అంగీకరింపకతప్పదు

ఈ నాల్గు సంవత్సరములలో భారతదేశమునందలి ఒక్కపార్టీయైనను నిరాకారాత్మకమగు ఒక్కసూచనయైనను చేయకపోవుటవల్ల నాకు సంతాపము కలిగించుచున్నది. తాత్కాలిక పరిష్కారమునకును, తుది పరిష్కారమునకును నిర్మాణక్రమము సూచనలు చేయు భారము బ్రిటిషు ప్రభుత్వమువారిపైనను, నామీదను పెట్టబడి మారుటకు మేము చేయగల సహాయమంతయు చేయ నాంభించుచుంటిమి సూచనలపై సూచనలు గావించితిమి. పరస్పర విరుద్ధములగు కోర్కెలను సమన్వయపరచి సర్వశక్తుల ప్రయత్నించియుండుదుము. అనేక శతాబ్దముల పార్లమెంటరీ ప్రభుత్వమునుండి కలిగిన అనుభవము నాధారముచేసికొని మేము నిర్మింపకలిగిన ఈ తాత్కాలిక విధానమును భారత దేశము అంగీకరించెదమని చెప్పియుండి యుండుదుము.

అన్ని ప్రయత్నాలు వ్యర్థమైనవి

కాని భారతదేశములో నన్ని పార్టీలకు, అన్ని సంఘములకు అంగీకారమగు నట్టి పరిష్కారమునకు ప్రయత్నము చేయుటట్టియు, భారతదేశమందలి అంగీకారమైన